## జీవిత సభ్యతం

**2012 జూలై – ఆగష్టు నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఆగష్టు 2012 | సి.హెచ్.వి.మెహెర్ ఈశ్వరి, ధవళేశ్వరం | రూ. 1000.00 |
| 2. | ఆగష్టు 2012 | పి. రాజేశ్వర రావు, విజయనగరం | రూ. 500.00 |
| 3. | ఆగష్టు 2012 | పి. రామకృష్ణ, పార్వతీపురం | రూ. 1000.00 |
| 4. | ఆగష్టు 2012 | సి.ఎ. చౌదరి, విశాఖపట్నం | రూ. 1000.00 |
| 5. | ఆగష్టు 2012 | ఎస్. పద్మనాభయ్య, అనంతపురం | రూ. 1000.00 |
| 6. | ఆగష్టు 2012 | కె. కొండలరావు, విశాఖపట్నం | రూ. 500.00 |
| 7. | ఆగష్టు 2012 | పి. ప్రసాదరావు, విజయనగరం | రూ. 500.00 |
| | | **మొత్తం** | **రూ. 5500.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/– పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.


**మా అడ్రస్:**

**ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,**

**ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500087.**

**ఫోన్: 99595–53218**

**malladisukku@gmail.com, krishnanandm@yahoo.com,**



Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**


# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**


సంపుటి :12 సంచిక: 04 హైదరాబాద్ 2012 ఆగష్టు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/–**







# పావగడలో

## యువత కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక తరగతులు

2012 అక్టోబరు 24 నుండి 27 వరకు, దసరా సెలవుల కాలంలో ఆంధ్రప్రదేశ్, కర్నాటకకు చెందిన యువతకు (18 – 35 సం॥లలోపు వారికి) కర్నాటక రాష్ట్రంలోని పావగడలో గల స్థానిక బాబా సెంటర్‌లో ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఎ.వి.జి.హరిప్రసాద్‌రావు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్: 09590251708 / 8885780906 ను సంప్రదించగలరు.

# రాజాం సెంటర్ 26వ వార్షికోత్సవం

అవతార్ మెహెర్‌బాబా రాజాం సెంటర్, శ్రీకాకుళం జిల్లా 26 వ వార్షికోత్సవం సందర్భంగా బాబా ప్రేమిక సహవాస్ 2012 అక్టోబరు 14న ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి, శ్రీ పివిఆర్ మూర్తి ఒక ప్రకటనలో కోరారు.

# మెహెరాబాద్ అభివృద్ధికై

మెహెరాబాద్ అభివృద్ధికై బాబా ట్రస్టుకు విరాళాలు అందజేయవల్సిందిగా కోరుతూ ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ ఒక ప్రకటనలో కోరారు. డొనేషన్లు పంపగోరువారు నేరుగా ఆన్‌లైన్ బ్యాంకు అక్కౌంటులో పంపే సౌలభ్యం ఉందన్నారు. ఆ వివరాలు ఇలా వున్నాయి...

**బ్యాంకు అకౌంటు నంబర్లు:**

1) Bank of Maharashtra, M.G. Road Br. Ahmednagar (M.S)
SB Account No. 20098450037,
IFSC code MAHB0000024
2) Andhra Bank, Tarakpur Br. Ahmednagar (M.S)
SB Account No. 071710011011021,
IFSC code ANDB0000717

డొనేషన్లు ఆన్‌లైన్‌లో పంపినవారు తమ వివరాలను email: ambppct.anr@gmail.com ద్వారా ట్రస్టువారికి తెలియజేసి తగిన రశీదు పొందవల్సిందిగా కోరుతున్నారు.





## బాబా సందేశం

నిస్వార్థ సేవ, ప్రేమ – ఈ రెండూ దైవీ గుణాలు
Selfless service and love
are twin divine qualities

**- MEHER BABA**

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. గుస్తాద్ జీ 6–12
3. నూతన మానవాళి 13–17
4. సర్వధర్మాన్ పరిత్యజ్య... 18
5. మబ్బుల్లో దాగున్నావా 19
6. లార్డ్ మెహెర్ 20–26
7. సప్తమ వార్షికోత్సవాలు 27
8. ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు 28–33
9. మన బలహీనతలు 34–36
10. ఏమి బాబయ్య – మెహెరు బాబాయ్యా! 37

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

**మనవి**

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# 11వ యువజన సమ్మేళనం

మెహెరాబాద్‌లో సెప్టెబరు 24 నుండి 30 వరకూ యువజన సమ్మేళనం – యువత (18–35 సం॥ లోపువారికి మాత్రమే) ఏర్పాటు చేసినట్లు ట్రస్టు ఒక ప్రకటనలో తెలిపింది.

ఆసక్తి గల యువత తమ అభ్యర్ధనలను మెహెరాబాద్ చిరునామాకు వెంటనే పంపవల్సిందిగా కోరుతున్నారు. జూన్ నెలలో జరగవల్సిన ఈ సమ్మేళనం వర్షాభావ పరిస్థితుల వల్ల 2012 సెప్టెంబరు మాసానికి వాయిదా వేసినట్లు తెలిపారు. జూన్ 2012 యువజన సమ్మేళనంలో పాల్గొనేందుకై ధరఖాస్తు పంపివుంటే, వారు తిరిగి తమ పేర్లు నమోదుకై పంపవల్సిన అవసరంలేదని తెలిపారు.

## మెహెరాబాద్‌లో ప్రాక్‌పశ్చిమ స్వర్ణోత్సవాలు

## 2012 నవంబరు 1 నుండి 4 వరకూ



2012 నవంబరులో మెహెరాబాద్‌లో East West Gathering 50th Anniversary నిర్వహించాలని నిర్ణయించారు. 1962లో పూనేలో మెహెర్‌బాబా ప్రాక్‌పశ్చిమ సమావేశాలు నిర్వహించిన సంగతి బాబా ప్రేమికులకు తెలుసు. ఈ సమావేశాలు జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, ఆనాటి మధుర స్మృతులు స్మరించుకునేలా, 2012 నవంబరు 1 ఉదయం 9.30 నుండి నవంబరు 4 వ తేదీ సాయంత్రం 6.30 వరకూ ఓ నాలుగు రోజులపాటు ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

1962 **East West Gathering**లో పాల్గొన్న బాబా ప్రేమికులు ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొని తమ అనుభవాలు వివరించాలని, ఒకవేళ వారు స్వయంగా పాల్గొనలేని పక్షంలో తమ తాలూకా వివరాలను రాసి పంపాలన్నారు.

**ఆసక్తిగల వారందరూ మెహెరాబాద్‌లో వసతి కోసం తమ వివరాలను 2012 ఆగష్టు 31లోగా పంపవల్సిందిగాను, నవంబరు ఒకటో తేదీ కార్యక్రమం ముఖ్యమైనది గావున, 2012 అక్టోబరు 30 లేదా 31 కల్లా మెహెరాబాద్‌కు చేరుకునేందుకు ప్రేమికులు ప్రయత్నించాలని బాబా ట్రస్టు ఒక ప్రకటనలో కోరింది.**





సంపాదకీయం

# ప్రయత్నం

నిస్వార్ధ సేవ, ప్రేమ – ఈ రెండూ దైవ గుణాలని (divine qualities) మెహెర్‌బాబా పలు సందర్భాలలో ప్రభోదించారు.

ఈ విషయమై మెహెర్‌బాబా అనేక ఉదాహరణలతో తన ప్రేమికులకు ఎంతగానో వివరించారు.

మెహెర్‌బాబా సమాధికి ప్రధాన ద్వారం పైభాగాన కూడా

**MASTERY IN SERVITUDE** అని రాతిపై చెక్కడం కనిపిస్తుంది.

ఏతావాతా బాబా ప్రేమికులుగా గుర్తుంచుకోవల్సిందేమంటే సేవాభావాలకు తగినంత ప్రాధాన్యత మెహెర్‌బాబా ప్రేమిక సత్సంగ్ కార్యక్రమ ఇవ్వాలనుకోవడం ముదావహం.

ఐతే, ఇదేమీ చెప్పినంత సుళువైనది కాదని అందరూ ఒప్పుకుంటారు.

తెలుగు ప్రాంతాలకే పరిమితమైతే ఏడాది పొడుగూతా అనేక బాబా కార్యక్రమాలను ఆయా బాబా కేంద్రాలవారు ఘనంగా వేడుకగా నిర్వహిస్తున్నారు.

ఆ మాటకొస్తే ఇటీవల ఖమ్మం సెంటర్ స్వర్ణోత్సవాలు మూడ్రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నాం. మెహెరస్థాన్–కొవ్వూరు స్వర్ణోత్సవ వేడుకలనూ ఈ ఏడాది పొడుగూతా నిర్వహించుకుంటున్నాం. మెహెరాబాద్‌లో ప్రాక్ పశ్చిమ స్వర్ణోత్సవాలు ఈ ఏడాది నవంబరులో జరుపుకోనున్నాం.

ఇకపోతే తెలుగు ప్రాంతాలైన శ్రీకాకుళం, రాజాం, ఏలూరు, ఇలా ఒకటేమి, ఈ ఏడాది చివరి వరకూ ప్రతి మాసం ఏదో ఒక పట్టణంలో ఆయా బాబా కేంద్రాల వార్షికోత్సవ వేడుకలు, ప్రేమిక సహవాస్‌ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున ప్రణాళికలు ఇప్పటికే ఖరారు అయినాయనొచ్చు.

బాబా తన నామ వ్యాప్తికి, సందేశాలను పలువురికి తెలియజేయడానికి తన ప్రేమికుడే ఆదర్శంగా వుండాలన్న మాటలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

**కార్యక్రమ నిర్వాహకులకు వారికి వీలుకుదిరితే ఒకేఒక్క మనవి. అదేమంటే వారు తలపెట్టే ప్రతి సహవాస్ కార్యక్రమంలో భజనలు, ప్రసంగాలతోపాటు ఏదో ఒక రీతిన సేవాధర్మ అంశానికి కూడా తగిన సమయాన్ని ప్రాధాన్యతను ఇవ్వాలని మనవి.**

ఇది ఉభయకుశలోపరని భావించాలి.

ఇది అవతారుడికీ ఎంతో ఇష్టమని మరచిపోరాదు.

## గు.ప్లీ.కృ - ప్రారంభం



# గుస్తాద్ జీ

ఆంగ్ల మూలం: **TEARS OF JOY**

**శ్రీ అన్నా ఖండాలే,**
**మెహెరాబాద్.**

**తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.**

గుస్తాద్‌జీ పంచ సద్గురువులందరినీ దర్శించుకున్నాడు. ముఖ్యంగా సాయిబాబా, ఉపాసనీ మహారాజ్, హజ్రత్ బాబాజాన్, అవతార్ మెహెర్‌బాబాలకు ఆయన ఎంతగానో తన సేవల్ని అందజేశాడు. ఆయన ధన్యజీవి.

గుస్తాద్‌జీ తన తుదిశ్వాస సమయంలో నా దివ్య దర్శనం పొందిన భాగ్యశాలి అని బాబా ప్రకటించారు. (My old companion has realised My RealSelf at the time of dropping his body).

గుస్తాద్‌జీకి సంబంధించిన అనేక అంశాలను Tales from Old Mandali, బాబా శిష్యుడు మరియు కార్యదర్శి, ఆదీ-కె-ఇరానీ, బాబా మండలి ప్రేమికులు సో. ఏరుచ్, భావూజీ, మేర్వాన్ జెస్సావాలా ప్రసంగములు నుండి, భావూజీ రాసిన 'లార్డ్ మెహెర్' గ్రంథం, ఆర్నవాజ్ దాదా ఛాంజీ రాసిన **'గిఫ్ట్ ఆఫ్ గాడ్'** గ్రంథాల నుండి సేకరించిన అనేక విషయాలు ఆధారంగా గుస్తాద్‌జీ గురించిన సవివర సమాచారం సంకలనం చేశానని శ్రీ అన్నా ఖండాలే, (మెహెరాబాద్) తన గ్రంథం **TEARS OF JOY** లో ఉటంకించారు.

### తొలినాళ్ళు:

ఆయన పూర్తిపేరు గుస్తాద్‌జీ నేసెర్‌వాన్‌జీ హన్సోటియా. పార్శీ మతస్థుడు. 1980 ఫిబ్రవరి 20న గుజరాత్‌లోని హన్‌సోట్ అనే చిన్న గ్రామంలో జన్మించాడు. చిన్నతనంలోనే చదువుకోసమని ముంబాయిలో వుంటున్న మేనత్త గారింటికి చేరి, థర్డ్ గ్రేడ్ వరకూ





చదువు పూర్తయ్యాక ఆపై స్కూలుకు వెళ్ళలేదు. 1905లో ఆయన తండ్రి మరణించాడు. ఆ పిదప ముంబాయిలోనే వుంటూ పొట్టకూటి కోసం అనేక ఉద్యోగాలు చేశాడు. ఫోటోగ్రఫీ, హార్మోనియంలపై పాటలు నేర్పడం, ఇతరత్రా అనేక వృత్తులు చేశాడు. ఈ సమయంలోనే ఒక సంగీతం మాస్టారు ద్వారా షిరిడీ సాయిబాబా గురించి తెలుసుకుని, ఆ దరిమిలా తన స్నేహితునితో కలిసి సాయి దర్శనం చేసుకున్నాడు. సాయిబాబా దర్శనంలోనే గుస్తాద్‌జీ ఎంతో ప్రేమగా దగ్గరగా కూర్చోబెట్టుకుని, ఆయన బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నాడు. గుస్తాద్‌జీ సాయినాధుని దైవత్వం పట్ల సంపూర్ణంగా ఆకర్షితుడయ్యాడు. ఆ తర్వాత, గుస్తాద్‌జీని తన జేబులో వున్న డబ్బంతా తనకివ్వమని సాయిబాబా అడిగాడు. గుస్తాద్‌జీ ఆ మాదిరిగానే జేబులోవున్న డబ్బంతా సాయిబాబాకి ఇచ్చేశాడు.

ఆ తర్వాత కొన్నాళ్ళకు గుస్తాద్‌జీ తిరిగి మరో స్నేహితుడితో కల్సి షిరిడి బాబా దర్శనం చేసుకున్నాడు. ఈ దఫా నీ దగ్గర ఎంత డబ్బు వుంటే అంతా నా చేతికిచ్చేయమని బాబా గుస్తాద్‌జీని ఆదేశించాడు. గుస్తాద్‌జీ తన తిరుగు ప్రయాణానికై రైలు చార్జీలకు సరిపడా తగిన డబ్బు వుంచుకొని, మిగిలినదంతా బాబా చేతిలో వుంచాడు. ఇది చూసి షిరిడి సాయి నీ దగ్గర వున్నదంతా ఇచ్చేశావా? అని అడిగారు.

'అవును బాబా' ఇచ్చేశానని గుస్తాద్‌జీ జవాబిచ్చాడు.

ఐతే, నీవు తిరిగి ముంబాయికి ఎలా వెళ్ళగలవ్? అని సాయి ప్రశ్నించాడు.

ఓ! అందుకోసం కొంత డబ్బు నా దగ్గర వుంచుకున్నానని గుస్తాద్‌జీ జవాబిచ్చాడు.

అలాగా! నన్ను మోసం చేయాలనుకుంటున్నావా?

ఔనా? అంటూ, ఆ డబ్బులు కూడా నా చేతికిచ్చేయ్‌మని సాయిబాబా గుస్తాద్‌జీని ఒత్తిడి చేశారు. ఆ దరిమిలా గుస్తాద్‌జీ తన స్నేహితుడితో కల్సి ఓ వారం రోజులు సాయి సన్నిధానంలో గడిపారు. ఈ దఫా పర్యటనలో గుస్తాద్‌జీకి సాయినాధునిపై మరింత గురి ఏర్పడుతుంది. బాగా ఆకర్షితుడౌతాడు.

ఆ తర్వాతర్వాత నెలకొకమారు షిరిడీ సాయి దర్శనం కోసం రావడం, వారం పదిరోజులు చొప్పున ఉండటం, వెళ్ళడం చేశాడు గుస్తాద్‌జీ. ఒకసారయితే ఏకంగా ఓ 20 రోజులపాటు షిరిడీ సాయిధామంలోనే ఉన్నాడు.

ఆ రోజుల్లో ఖండోబా దేవాలయ ప్రాంగణంలో పంచ సద్గురువులలో ఒకరైన ఉపాసనీ మహారాజ్ వున్నాడు. గుస్తాద్‌జీ ఉపాసనీ దగ్గరకు కూడా వెళ్ళేవాడు.

మహారాజ్ షిరిడీ నుండి సాకోరీలో ఆశ్రమం నెలకొల్పాక, గుస్తాద్‌జీ సాకోరీ కూడా వెళ్ళి మహారాజ్ దర్శనం చేసుకునేవాడు.

కొన్నాళ్ళ తర్వాత, శాశ్వతంగా సాయి సన్నిధిలోనే స్థిరంగా ఉండిపోవాలని నిశ్చయించుకుని ముంబాయి నుండి గుస్తాద్‌జీ షిరిడీ వెళ్ళాడు.

ఈ దఫా సాయిబాబా గుస్తాద్‌జీని చూసికుడా ఏమీ పలకరించలేదు. సరికదా – చూసీచూడనట్లు మిన్నకున్నాడు. ఆ తర్వాత కూడా చాలారోజులపాటు సాయినాధుడు గుస్తాద్‌జీని ఏమాత్రం పట్టించుకోలేదు.

బాబాని దర్శనం చేసుకునే సమయంలో కూడా గుస్తాద్‌జీ అంటే ఎవరో, ఏమో తెలియనట్లు – తెలియని వ్యక్తిని చూసినట్లు సాయి చూశాడు. గుస్తాద్‌జీ మనస్సు ఛిద్రమయింది.

ఐనా, అక్కడే సహనంగా ఉండి నిత్యం సాయినాధుని దర్శనం చేసుకున్నాడు. ఆకలివేసినప్పుడు దగ్గర్లోని టీ దుకాణంలోనే ఏదో త్రాగుతూ, తింటూ, ఆ అంగడి యజమాని అనుమతితో దుకాణం ముందున్న అరుగుపై రాత్రిళ్ళు పడుకున్నాడు.

నిత్యం సాయిబాబా దర్శనం చేసుకుని, ఆయనకు ఎదురుగా, అందరికంటే చివరి వరుసలో మౌనంగా కూర్చున్నాడు. ధైర్యం కూడగట్టుకుని సాయిబాబా దృష్టిని ఆకర్షించేలాగా ముందు వరుసలో వచ్చి కూర్చున్నా చాలారోజులు సాయినాధుడేమీ పట్టించుకోడు. ఓ రోజున ఉన్నఫళంగా సాయిబాబా నాకు ఐదు వందలు రూపాయలు కావాలి! చాలా అవసరంగా వుందన్నాడు గుస్తాద్‌జీతో.

గుస్తాద్‌జీ ముంబాయి నుండి షిరిడీకి వచ్చేటప్పుడు కేవలం రూ. 500/– తో మాత్రమే వచ్చాడు. అందులో నుండి తన భోజనం, టీల కోసం ఇప్పటిదాకా రూ. 50/– ఖర్చుచేశాడు. కాగా తన దగ్గర మిగిలివున్న రూ. 450/– బాబా చేతిలో పెట్టాడు. యాభై రూపాయలు తగ్గాయని అందుకు కారణం ఉన్నది ఉన్నట్లు బాబాకి వినయంగా వివరించాడు. ఉన్నదంతా బాబాకిచ్చానని తెలిపాడు.

ఐతే బాబా అందుకు అంగీకరించలేదు. "ప్రయత్నించు. ఆ మరో యాభై రూపాయలు ఎక్కడైనా దొరుకుతుందేమో చూడు. నాకు ఐదు వందలు రూపాయలు కావాలి. చాలా అత్యవసరం. ఇకపై ఎప్పుడూ నీ దగ్గర్నుంచి డబ్బులు అడగను. ఇదే ఆఖరుసారి! బాగా ప్రయత్నించి ఆ యాభై రూపాయలు తీసుకురమ్మనమని బాబా కోరాడు.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే, ఆ సమయంలో బాబా అడిగితే డబ్బులు ఇచ్చేందుకు చాలామంది ధనవంతులు బాబా చుట్టూతా వున్నారు. ఐనా కూడా వారిని ఎవ్వరినీ సాయి అడగలేదు.

గుస్తాద్‌జీ ఆలోచనలో పడ్డాడు. ఎంతగానో ఆలోచించాడు. ఆ ఊర్లో ఎవరిదగ్గర్నుంచైనా డబ్బు అడిగి తీసుకొచ్చేటంత పరిచయాలు, గుస్తాద్‌జీకి లేవు. ఆ సమయంలో తన ట్రంకుపెట్టెలో వున్న క్రొత్త దుప్పటి గుర్తుకొచ్చి ఆ దుప్పటిని ఒక ధనవంతుడికి యాభై రూపాయలకి అమ్మి అలా వచ్చిన డబ్బుని బాబా చేతిలో పెట్టాడు.

నిజానికి ఆ దుప్పటి రూ. 50/– కంటే ఎక్కువ ఖరీదే చేస్తుంది.

అలా సాయినాధుడిని తృప్తిపరిచాడు గుస్తాద్‌జీ.





## వస్తువులన్నీ దొంగిలించారు:

ఇలా వుండగా ఒక రోజున గుస్తాద్‌జీకి సంబంధించిన ట్రంకుపెట్టె, పడుకునే పరుపు గట్రాలతోపాటు తలమీద పెట్టుకునే తలపాగా కూడా ఎవరో దొంగలు దొంగిలించారు. గుస్తాద్‌జీ రాత్రి బస ఎక్కడుంది? రోడ్డుమీద ఒక టీ దుకాణంవానికి చెందిన షాపు ముందున్న చిన్న వరండాలో కదా! పాపం – ఎంత వెదికినా దొరకలేదు. సహాయం చేయడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు.

సాయిబాబా భక్తులు సాయి కోసం ప్రసాదం రూపంలో స్వీట్లు, పండ్లూ తెచ్చిపెట్టి, ఆయన భక్తులందరికీ పంచిపెట్టేవారు. ఎవరైనా సాయి భక్తులు అలాంటి ప్రసాదం ఏ కొంచెమైన గుస్తాద్‌జీకి ఇస్తే దాన్ని తీసుకుని తృప్తిపడేవాడు. అంతేకానీ, ఆకలిగా వుందని ఇంకా పెట్టమని మాత్రం అడిగేవాడు కాదు. ఆకలితో మల మల మాడిపోయేవాడేమో కానీ నోరు తెరిచి భిక్షం అడిగిన పాపాన పోలేదు. ఇలా దొరికిన దాంతోనే కడుపులో ఆకలి నింపుకుని ఆరు నెలలు పైగా గడిపాడు. క్రమేణా గుస్తాద్‌జీ బక్కచిక్కి పోయాడు. మనిషి ఎముకల గూడుగా తయ్యారయ్యాడు. ధరించిన దుస్తులు కూడా చీకిపోయి చిరిగిపోయాయి. అలావున్న గుస్తాజీ సాయిబాబా ఎదుట కూర్చున్నా ఆయనేమీ పట్టించుకునేవాడు కాదు. ఏమీ ఎరుగనట్లు చూసేవాడు. 1917 ఏప్రిల్‌లో గుస్తాద్‌జీ ఉపాసనీ మహారాజ్‌తో కల్సి ముంబాయికి వెళ్ళాడు. ఆ రోజుల్లో మహారాజుని ముంబాయిలో ఏర్పాటుచేసిన ఒక మందుల దుకాణం ప్రారంభోత్సవానికి ఆయన శిష్యులు అక్కడకు ఆహ్వానించారు. మేర్వాన్‌ని కూడా మహారాజ్ ఆహ్వానించారు. (ఆరోజుల్లో మెహెర్‌బాబాను మేర్వాన్ అనే పిలిచేవారు). గుస్తాద్‌జీ ఆనాటి సమావేశంలో తొలిసారిగా మేర్వాన్‌ని దర్శించుకునే అవకాశం లభించింది!!

## షిరిడీకి వెళ్ళిన మేర్వాన్:

1917 అక్టోబరు నెల. ఆ రోజుల్లో సాకోరీలో వున్న మహారాజ్ ఆశ్రమంలో మేర్వాన్ వుంటున్నాడు. ఒకరోజున మహారాజ్ మేర్వాన్‌ను షిరిడీ వెళ్ళి గుస్తాద్‌జీని చూసిరమ్మనమని పంపారు. అప్పటికే ఎన్నో రోజుల్నుంచి గుస్తాద్‌జీ ఉపవాసం వున్నాడు. ఒక ఎముకగూడులా వున్న గుస్తాద్‌జీనిచూసి మేర్వాన్ ఆశ్చర్యపోయాడు. సాయి అవతారతత్వం గురించి, ఆయన గొప్పదనం గురించి గొప్పగా గుస్తాద్‌జీ మేర్వాన్‌తో చెప్పాడు.

మేర్వాన్‌కు సాయి గురించి బాగా తెలుసని గుస్తాద్‌జీకు తెలియదు. సాయిబాబా దర్శనం చేసుకోమని మేర్వాన్‌ను గుస్తాద్‌జీ కోరాడు. ఐతే, ఒక్క ఉదుటన **'నాకిప్పుడు టైం లేదు. నాకిప్పుడు కుదరదు' – నేను పూనే వెళ్ళిపోవాలి అంటూ మేర్వాన్ రైలు స్టేషన్ వైపు వెళ్ళిపోయాడు.** మేర్వాన్ ఇలా చేయడం చూసి గుస్తాద్‌జీ బాధపడ్డాడు. ఆతర్వాత

రోజుల్లో మెహెర్‌బాబా ఇలా వివరించారు. “ When we sometimes hear the strange doings of the Master, we must always remember that they are “ **above the law”** and cannot be judged by ordinary human standards, for whatever they may or may not do, they are working for the ultimate good of not only the individual but for the spiritual benefit of the world at large” - MEHER BABA.

ఒక సందర్భంలో గుస్తాద్‌జీకి ప్రసాదం పెట్టిన వాళ్ళు కూడా లేక సుమారు ఏడు రోజులు అలాగే పస్తు వున్నాడు. ఐనప్పటికీ మారు మాట్లాడకుండా సాయినాధుని ఎదుట భక్తితో కూర్చున్నాడు. ఏడవరోజున ఒక ధనికుడైన భక్తుడొచ్చి బాబా భక్తులందరికీ చాలా ఖరీదైన మిఠాయి– **భాంద్రా** పంచిపెడతానని అన్నాడు. భాంద్రా పంచిపెట్టి పండుగ చేసుకోవాలనుకుంటున్నావు. ఇక్కడ ఒక భక్తుడు రెండు మెతుకులు లేక ఆకలితో ఏడు రోజులుగా అలమటిస్తున్నాడని కోపంతో సాయిబాబా అతనితో అన్నాడు. ఆ దరిమిలా, ఆ ధనికుడు ఆకలితో బాధపడ్తున్న ఆ భక్తుడెవరో వాకబు చేసి, గుస్తాద్‌జీని గుర్తుపట్టాడు. అంతేకాదు, అప్పటి నుండీ ప్రతిరోజూ గుస్తాద్‌జీ కడుపారా భోజనం పెట్టే ఏర్పాటు చేయమని ఆ ధనికుడ్ని బాబా కోరారు. గుస్తాద్‌జీ ఆకలి కష్టాలు ఆ మాదిరిగా తీరాయి.

## తేడా .. భావూజీ చెప్పిన వాస్తవ సంఘటన ....

మేమందరం బాబాతో కల్సి మెహెరాబాద్‌లో ఉన్న సమయమది. బహుశా 1957 జూన్ – జూలై మధ్య కాలంలో జరిగిందీ సంఘటన. ప్రతిరోజూ ఉదయాన్నే మేం బాబావారి దర్శనం చేసుకోగానే, మా యోగక్షేమాలు గురించి బాబా అడిగి తెలుసుకునేవారు. అలాగే, గుస్తాద్‌జీతోనైతే మరోమాటగా అంతక్రితం రోజు రాత్రి ఆయన కన్న ‘కల’ ఏమిటని బాబా ప్రత్యేకంగా అడిగేవారు. తన కల గురించి గుస్తాద్‌జీ కడు రమ్యంగా, ఆసక్తికరంగా మండలి హాలులో బాబా ఎదుట మా అందరికీ చాలా చక్కగా చెప్పేవాడాయన. చతురోక్తులతో కడుపారా హాస్యాన్ని పండిస్తూ చెప్పేవాడు. బాబా కూడా ఆ... ఆ... ఆ తర్వాత ఏమయింది అని ఆసక్తిగా ఆ కథలోకి తొంగిచూస్తూ– గుచ్చి గుచ్చి అనేక ప్రశ్నలు అడిగేవారాయన్ని. గుస్తాద్‌జీ కూడా మౌనంగా చేతి సంజ్ఞలతో తను కన్న కలలోని కధాంశం గురించి ఎంతో రమ్యంగా చెప్తూ బాబాని ఆనందపరిచేవాడు.

ఒకరోజున ఏమయ్యిందంటే గుస్తాద్‌జీ కోసం బాబా ఏవో కొన్ని స్వీట్లు తెప్పించి పెట్టారు. మెహెరాజాద్‌లో మండలి హాలులో గుస్తాద్‌జీ కూడా బాబా ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చున్నాడు. ఆ సమయంలో బాబా నన్ను పిలిచి గుస్తాద్‌జీకి ఓ ప్లేటు తెచ్చిమ్మన్నారు. ఆ స్వీట్లను ప్లేట్లో పెట్టుకుని నింపాదిగా తింటాడన్నారు. నేను ప్లేటు తీసుకొచ్చి ఇచ్చాక నన్ను వెళ్ళి బాబా నాకు అంతక్రితమే అప్పచెప్పిన లేఖ నొకదాన్ని





అర్జంటుగా రాసి తీసుకురమ్మన్నారు. ఈ రోజు టపాలో ఆ లేఖ వెళ్ళిపోవాలన్నారు. ఇక నేను లేఖ రాద్దామని జేబులోనించి కలం తీసి మూత తెరచి తెల్ల కాగితం మీద పెట్టానో లేదో బాబా నన్ను పిలుస్తున్నట్లు చప్పట్లు కొట్టారు. ఆదుర్దాగా వెళ్ళాను. గుస్తాద్‌జీ తింటున్న మిఠాయి తాలూకా ముక్కలు కొన్ని నేల మీద పడ్డాయి. నన్ను వాటిని వెంటనే తీసేయమన్నారు బాబా. లేకపోతే చీమలు పడతాయన్నారు. నేను బాబా చెప్పినట్లు మిఠాయి క్రిందపడిన ఆ ప్రదేశాన్ని శుభ్రం చేశాను. బాబా నాకేసి చూసి త్వరగా నీవు వెళ్ళి ఆ ఉత్తరం రాసి తీసుకురమ్మన్నారు. ఇక నేను వెళ్ళొచ్చున్నట్లు బాబా సంజ్ఞలు చేశారు. ఆ తర్వాత ఆ ఉత్తరమేదో రాద్దాం కదా అని కలం చేతబట్టి ఒకటి రెండు లైన్లు రాశానో లేదో తిరిగి నన్ను రమ్మనమంటూ బాబా నుండి కబురు వచ్చింది. అలా వెళ్ళగానే, గుస్తాద్‌జీకి మంచినీళ్ళు కావాలట. త్వరగా తీసుకొచ్చి ఇవ్వమన్నారు. ఆ రోజున మండలివారు చాలామంది బాబాతోపాటు మండలి హాలులో వున్నారు. వారికి ఏ పనీ పాటా లేదు. ఖాళీగా కూర్చొన్నారు. ఐనప్పటికీ బాబా నన్నే పిల్చి, అదీ – ఇదీ అంటూ ఏదో ఒక పని చెప్పారు.

నాకు ఓ చెంప చాలా అర్జంటుగా పూర్తిచేయ్యాల్సిన ఉత్తరం వొకటి వుంది. ఆ పని పూర్తికాకుండానే మాటిమాటికీ బాబా నన్ను పిలవడంతో నాకు చాలా చిరాకు కల్గింది. కోపం కూడా వచ్చింది. నన్ను ఇబ్బంది పెట్టాలన్నదే గుస్తాద్‌జీ ప్రధాన ఉద్దేశ్యం. దర్జాగా బాబా ప్రక్కనే కూర్చుని నాతో ఇలాంటి పనులు చేయిస్తున్నాడని గుస్తాద్‌జీపై నాకు చాలా కోపం వచ్చింది. ఇలా నా ఆలోచనలుండగానే, ఆ ఉత్తరమేదో త్వరగా పూర్తిచేయి. నగర్‌కు టపాలు తీసుకెళ్ళే కుర్రాడు ఇక్కడ నుండి వెళ్ళిపోక మునుపే అదేదో పూర్తిచేసి పట్టుకురా! అని బాబా నాకేసి క్రీగంట చూశారు. తిరిగి వెళ్ళి కూర్చుని నాలుగు లైన్లు రాసానో లేదో, బాబా నుండి మరోమారు పిలుపు. అలా వెళ్ళగా, గుస్తాద్‌జీ తింటుండగా క్రిందపడ్డ ముక్కల్ని తిరిగి ఏరివేయమన్నారు. అదే సమయంలో బాబా నాకేసి చూస్తూ, ఆ ఉత్తరం పూర్తయ్యిందా? అని ప్రశ్నించారు. అప్పటికే నాలో నేను కోపంతో దహించుకు పోతున్నాను. ఇక ఆ దుఖాన్ని, కోపాన్ని ఆపుకోలేక, ఒక్క ఉదుటన ...ఉత్తరం రాయడం పూర్తిచేయనిస్తే కదా.. అని గట్టిగానే బాబా కేసి చూస్తూ గుస్తాద్‌జీని ఉదేశించి అన్నాను. ప్రతి రెండు నిముషాలకొకసారి అదుగో – ఇదుగో అంటూ నన్ను మీరు పిలుస్తూనే వున్నారు. ఇక్కడ గుస్తాద్‌జీ పనీ–పాట లేకపోయినా హాయిగా కూర్చుని, నన్ను హైరానా పెట్టేస్తున్నాడని బాబాతో నా బాధను వెళ్ళగక్కాను.

ఇందుకు బాబా ఆ సమయంలో నా తప్పేమిటో వివరంగా చెప్పి బాబా నా కళ్ళు తెరిపించారు. నాలో ఉన్న దోషాన్ని ఎత్తి చూపించారు. అదేదో మీరూ పరిశీలించండని భావూజీ ఆనాటి యదార్ధ సంఘటనను ఇలా వివరించారు ఓ! గుస్తాద్‌జీ ఏ పనీ చేయడం లేదనా నీ బాధంతా అని బాబా నన్ను ప్రశ్నించారు. అతను నీకంటే అత్యంత

ముఖ్యమైన పనిని ఇక్కడ చేస్తున్నాడన్నారు. అతను నా ప్రక్కనే కూర్చుని చేసే పనేదో నీ కెప్పటికీ తెలియదన్నారు. నీవా పనిని ఎప్పటికీ చేయలేవు కూడా అన్నారు. నీవు నా పనిని చేస్తున్నప్పటికీ, అతను చేసే పనితో సమానం కాదన్నారు బాబా. ఇందుకు కారణం ఏమంటే అతను చేసే ప్రతి పనిలో నన్ను సంతోషపెట్టాలనే అతను ప్రయత్నిస్తాడు. అదే అతని ప్రధాన ఉద్దేశ్యం కూడా. నీకు నేను ఏ పనిని అప్పగించినా దాన్ని చాలా విధేయతతో చేస్తావు. కానీ నీ విధేయత నాకు సంతోషాన్ని ఇవ్వదు.

గుస్తాద్‌జీకి నేను ఏ పనిని అప్పగించినా నా సంతోషం కోసమే అతడు చేస్తాడు. నాకేం కావాలో అతనికి బాగా తెలుసు. అతను స్వీట్లు తృప్తిగా తింటే నాకు ఆనందం కల్గుతుందని తెలుసు. అందుకే అతనికి ప్లేట్లో స్వీట్లు పెట్టి తినమనగానే మారు మాట్లాడకుండా తింటున్నాడు. అలా తింటూ నా ప్రక్కనే కూర్చొవడంతో కూడా నా సంతోషాన్ని ఆకాంక్షించాడు తప్పించి నీ పనికి అడ్డు తగలాలని అతని ఉద్దేశ్యం కాదని బాబా అన్నారు. ఇదంతా నా కోసమే గుస్తాద్‌జీ చేశాడని గమనించమని బాబా హెచ్చరించారు. ఇదంతా ఆలోచించకుండా నీవేమో అతనిపై కోప్పడుతున్నావు.

నీవేదో కష్టపడుతున్నావని, గుస్తాద్‌జీ సోమరిగా, తిండిపోతుగా కూర్చున్నాడని నీవు భావిస్తున్నావు. అది సరికాదన్నారు. అవసరమొస్తే – నేను ఎలాంటి పనిని అప్పగించినా చేయడానికి ఆతడు సంకోచించడు. నీవు పడుతున్న శ్రమ అంతా వృధా.

అంతేకాదు బాబా ఇంకోమాట అన్నారు. అతనికి స్వీట్లు ఏమీ ఇవ్వకుండా, ఆ స్వీట్లున్న ప్లేటును అతనిచేతనే నీకిప్పించినా, గుస్తాద్‌జీలో మరో ఆలోచన రాదనీ గుర్తుచేశారు బాబా. అదే నిజమైన కర్తవ్యపాలన అని బాబా అభివర్ణించారు.

మీరిద్దరూ నూటికి నూరుపాళ్ళు నా మాటలను వేదవాక్కుగా భావిస్తున్నారు.

అందులో ఎలాంటి సందేహం లేదు.

అయితే వచ్చిన తేడా అంతా ఎక్కడంటే అతని విధేయత వల్ల నాకానందం కల్గుతుంది.

నీ విధేయతలో ఆ ఒక్క లోపం వుందని బాబా ముగించారు.



### మనూ జెస్సావాలా (92)

### బాబాలో ఐక్యం

మెహెరాజాద్‌లో బాబా మండలితో వున్న బాబా ప్రేమికురాలు, మనూ జెస్సావాలా (92), ఏరుచ్ జెస్సావాలా సోదరి, ఆగస్టు 16న తెల్లవారుఝామున 5 గంటల ప్రాంతంలో తీవ్ర గుండెపోటు వచ్చి, అవతారునిలో ఐక్యమయ్యారని, శ్రీ నోరి మెహెర్ చంద్, హైదరాబాద్ తెలిపారు.





# నూతన మానవాళి

–నోరి సూర్యనారాయణ, కోఠి సెంటర్

## అవతారుని రాక!

ప్రవక్తలు లేక భగవంతుడు ఈ భూమిపై కాలానుకూలంగా జన్మిస్తూ వుంటాడు. వీరి రాకకు కారణం ధర్మజ్యోతి సన్నగిల్లినప్పుడు, అలజడులు, సందిగ్ధావస్థలూ నిండి వున్నప్పుడూ, ప్రపంచం ఉపద్రవాలలో మునిగి తేలేప్పుడు, భూకంపాలు, వరదలు, అగ్నిపర్వతాలు బ్రద్దలయ్యేటప్పుడు, తూర్పు పశ్చిమ దేశాలు ఒకరిపై ఒకరు యుద్ధాన్ని ప్రకటించేటప్పుడు,

వర్గ కుల భేదాలు పెరిగిపోయి మతపరమైన సంస్థల మధ్య ద్వేషము,

అసహనము ఎక్కువైపోయి, విశ్వసోదర న్యాయాన్ని మరచిపోయి,

మానవాళిలో శాంతి నశించి, పేద బీద వర్గాలపై సానుభూతిపోయి,

భగవంతునిపై నమ్మకం తగ్గి, పదవుల్లో వున్న కొద్దిమంది సామాన్య ప్రజలను వారి స్వార్ధ ప్రయోజనాలకై ఉపయోగిస్తూ, మానవుడు కోరికలకు బానిసగా మారి, ఎప్పుడూ లేనంత వ్యామోహమునకు గురికాబడి, భయం చేత, కోపం చేత పీడితుడై ఎప్పుడూ లేనంతగా సామాన్యులపై పెత్తనం చలాయిస్తూ, కొద్దిమంది అధికార పీఠంపై ఉన్నవారు సామాన్యులను పీడిస్తున్నప్పుడు, మానవులు స్వతంత్రులుగా శాంతి లేక, విశ్రాంతి కరువై తమను తాము ఈ విపరీత పరిస్థితిలో మరచిపోయినప్పుడు అవినీతి పెరిగి, నేరములు ప్రబలి, మతం హేళనకు గురైనప్పుడు, లంచగొండితనం సర్వత్రా నిండిపోయి, జాతీయ అసహనం ఏర్పడి యుద్ధాలు మొదలై, ఈ మానసిక విపత్కర పరిస్థితిలో నిరాశా జనకమైన మానవాళికి ఈ విచ్ఛిన్నకరమైన కెరటాలను ఆపగల వేరే గత్యంతరం లేనప్పుడు, అసంభవమైనప్పుడు ప్రవక్తలు, భగవంతుడు ఈ భూమిమీద జన్మించడం జరుగుతుంది.

ప్రపంచం అన్ని ప్రాంతములలో ఇప్పుడు మానవజాతి కులము, మతము, వంశము, దేశము, భావన, సంస్కృతి మొదలైన వాటిమీద ఆధారపడి చిన్న చిన్న గుంపులుగా విడిపోతున్నారు.

వీరు స్వయముగా ఏర్పరచుకున్న పరిమితుల వల్ల మిగతావారి మీద అపనమ్మకము, సందేహము, భయముతో శత్రుత్వభావనతో జీవించడం అలవరచుకున్నారు. ఇటువంటి అభిప్రాయము తన అజ్ఞానము, దురభిమానము, స్వార్ధపరత్వము, అసూయ వలన కలుగుతున్నాయని తెలుసుకొని పరస్పర సామరస్యముతో మానవులంతా ఒకటేనని పరస్పర అవగాహనతో ఒక్క ప్రేమానుభవము ద్వారా సాధించవచ్చని తెలుసుకోవాలి.

స్వయంగా జనించిన పరస్పర ప్రేమ ద్వారానే మానవులు నిర్మించుకున్న పరస్పర అవధుల నుంచి విముక్తులు అవడానికి సిద్ధము కావాలి. అన్ని జీవరాశులు మరణము లేనట్టి అవధులు విశ్వ ఆత్మలో ఒకటేనని అనుభవము ద్వారా తెలుసుకొన్నప్పుడు శాంతి కలుగుతుంది. భయము తొలగుతుంది అని గ్రహించ గలగాలి ఈ అవగాహన కలిగిన మానవజాతే నవ మానవాళి. కానీ ఈ నవ మానవాళి ఉద్భవించుటకు అనేక రకాల కష్టాలు ద్వారా చరించాలి.

అవతారుని రాకకు కారణమైన పరిస్థితుల ద్వారా, కఠినమైన, కష్టమైన వేదనతో కూడిన, పెనుగులాట, పోరాటము, సహింపు, ఓర్పు ద్వారా నవ మానవాళి ఆవిర్భవిస్తుంది.

అవతార్ మెహెర్‌బాబా తన ఇచ్ఛ (**MY WISH**) అనుసరిస్తూ తనకు విధేయులుగా జీవిస్తున్నవారిని, ముక్తి మార్గ గమ్యమునకు చేర్చే బాధ్యత తను తీసుకుంటానన్నారు. ఈ ఇచ్ఛలోనే గ్రహించగలిగితే, ఆయన ప్రబోధించిన భగవంతుని ఎలా ప్రేమించవలెను (**HOW TO LOVE GOD**) మరియు ఆయన విశదీకరించిన ఏడు సత్యాలు (**SEVEN REALITIES**) సారాంశము ఉన్నట్లు గ్రహించ వచ్చును. ఇంతేకాదు శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన భగవద్గీత సారాంశము కూడా కలదని అనిపిస్తుంది.

## ఆధునిక శాస్త్రానికి సరియైన గుర్తింపు:

ఆధ్యాత్మిక సాధకుడికి చూడటం కాదు అదే అయిపోవాలి అన్నారు మెహెర్‌బాబా. అహంకార నిర్మూలనానికి బాధలు అనుభవించడమే ముఖ్యమని కూడా అన్నారు. అందువలన నవ మానవాళి బాధ అనుభవము ద్వారానే పరివర్తనము చెంది ఆవిర్భవిస్తుంది.

ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొంటూ ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని తృణీకరించక వాటి ప్రయోగాత్మకమైన ఉపయోగాలని అనుభవిస్తూ, భౌతిక దేహానికి సంబంధించి ఆధునిక శాస్త్ర విజ్ఞాన సత్యాల ద్వారా దేహాన్ని మాధ్యమముగా ఆత్మజ్ఞానాన్ని ఆధ్యాత్మిక అవగాహన పొందడానికి వినియోగిస్తూ, సత్యమైనటువంటి, నిత్యమైనటువంటి విలువలు గ్రహిస్తారు. ఆధునిక శాస్త్ర జ్ఞానము, మతము ఒకదానికి ఒకటి కలిసినప్పుడే సర్వోముఖ అభివృద్ధి పొందవచ్చునని గ్రహిస్తారు.

## ఆధ్యాత్మిక అనుభవ ఆవశ్యకత!

"మానవుని యొక్క అసంతృప్తికి కారణం ఊహకి, అభ్యాసానికి మధ్య వున్న అగాధమంతటి తేడాయే" అన్నారు మెహెర్‌బాబా. ఈ రాబోయే నవ మానవాళి యొక్క నాగరికత తెలివితో చేసిన సిద్ధాంతాలతో కూడినది కాక, ఆధ్యాత్మిక అనుభవాల మీద ఆధారపడి వుంటుంది. ఈ అనుభవైక పూర్వకంగా తెలిసే లోతైనట్టి ఆధ్యాత్మిక సత్యాలు తెలివికి, మేధస్సుకి అతీతంగా వుంటాయి. అందుకే అన్నారు బాబా "లోతైనటువంటి





ఆధ్యాత్మిక రహస్యాలు ఎవరైతే అపాయానికి కూడా జంకక, ధైర్యంగా ప్రయోగాత్మకంగా జీవిస్తారో వారికే తెలుస్తాయి కానీ ప్రతి అడుగుకి అభయము (**GUARANTEE**) అడిగే సోమరులకు తెలియవు". తెలివితేటలు ఆధ్యాత్మిక సత్యాలని కొంతదాకా వివరించచ్చు కాని, ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇయ్యలేవు. అందుచేత మెహెర్‌బాబా అన్నారు. "నీవు నీకున్న దానితో తృప్తిపడు. నీవు ధనికుడువైనా, పేదవాడివైనా, సంతోషంగా వున్నా, దు:ఖముతో వున్నా భగవంతుడు నీ మంచి గురించే చేసాడని ఆయన ఇచ్ఛకు బద్ధుడవై వుండు".

ఈ సందర్భములోనే బాబా ఇచ్చిన ఇంకొక వ్యాఖ్యానం కూడా సమంజసంగా వుంటుంది. "ఆధ్యాత్మికత జీవితం, భౌతిక సంపదతో కూడిన జీవితం ఒకదానికొకటి బహుదూరంగా ఉంటాయి. కాని, ఆ రెండు ఒకదానికొకటి విడదీయలేనట్టు ముడివడి జీవించాలి".

గూఢ మతము (MYSTICISM) బుద్ధితో గ్రహించరానిదని, మరుగైనదని, భ్రమపరచునది, చేయ వీలుకానిది, అనుభవమునకు సంభవము కానిదని తలుస్తారు. నిజమైన MYSTICISM ఇవేమీ కాదు.

నిజమైనది, నిత్య జీవితంలో ప్రయోగాత్మకంగా అనుభవయోగ్యమైనది. ఈ అనుభవం అర్ధవంతమైనదిగా అవగాహనకి వస్తుంది. ఎప్పుడైతే ఆధ్యాత్మిక సత్యాలని నిజాయితీగా నిత్య జీవితంలో జీవిస్తారో. ఇది అన్ని అనుభవాలకి మూలమైనదిగా గ్రహిస్తారు.

ఆధ్యాత్మిక అనుభవాన్ని గూఢమైనదిగా చెప్పబడితే అదిఏదో అస్వాభికమైనది (SUPERNATURAL) మానవ చైతన్యానికి అందనటువంటిది అనుకోరాదు. అంటే దాని అర్థం ఆధ్యాత్మిక అనుభవం పరిమితమైన మానవ మేధస్సుకి అందనిది అని ఎప్పటి దాకా మానవ మేదస్సు తన పరిమితులు దాటి తిన్నగా ఆ అసంతత్వ ప్రకారం పొందదో అప్పటి దాకా అని.

జీసస్ క్రైస్తు 'అన్ని వదలి నావెంట రండి' అనటం యొక్క ఉద్దేశ్యం నీ ఆస్తులని వదలి రమ్మనమని కాదు. మీ పరిమితులను వదలి అనంతమైనట్టి భగవంతుని జీవితంలో నిన్ను నువ్వు స్థాపించుకోమని అర్థం.

నిజమైనట్టి ఆధ్యాత్మిక అనుభవం ఆత్మ (యొక్క ప్రకృతి) ఉత్తమ భూమికలు దాటుతున్నప్పుడు కలిగే అనుభవం పొందటమే కాకుండా తన యొక్క ప్రాపంచిక విధుల పట్ల సరియైన తీరు తెలియజేస్తుంది.

## ఆధ్యాత్మికత అనుభవం తప్పించుకోడంలో లేదు!

కఠినమైనటువంటి, రాజీపడనటువంటి జీవితం యొక్క వత్తిడి వల్ల తట్టుకుంటూ నవ మానవాళి ఆధ్యాత్మిక అనుభవం వల్ల పొందిన బలము యొక్క శక్తిమీద జీవిస్తుంది.

ఎవరైతే జీవితం యొక్క వత్తిడులకి తట్టుకొని జీవించలేకపోతారో వారు మాయలో, తమంతట తాము సృష్టించుకునే వత్తిడులను తట్టుకోడానికి ప్రయత్నం చేస్తూ, తమ ప్రత్యేక ఏర్పాటు ఉనికిని కొనసాగిస్తారు.

ఈ విధంగా ఆధ్యాత్మిక మార్గం నుండి వారి జీవితాన్ని ప్రక్కతోవ పట్టిస్తారు. తరచు సమస్యలలో ఉంటూ, సమస్యల నుండి తప్పించుకునే మార్గాన్ని అవలంబిస్తూ, తమ ప్రత్యేక ఉనికిని తెలుపుకుంటారు.

### నవ మానవాళి బాహ్యమైనట్టి కర్మకాండ అవలంభించదు!

సాంప్రదాయంగా వస్తున్నటువంటి ఆచారము, కర్మములకు నవ మానవాళి ఒగ్గదు. ఎందుకంటే అవి అనంత జీవితానికి సంకెళ్ళు అని తెలుసుకుని ఆధ్యాత్మ జీవితానికి అవి అవరోధాలుగా గ్రహించి, అవి జీవితంలో ప్రతిష్ఠాత్మకంగా పరిగణింపబడడం తప్ప ఆధ్యాత్మ విలువలు లేనివని తెలిసి, సరిమైన అవగాహనలో నవ మానవాళి భ్రమ పూరితమైన క్రతువులు, వ్రతాలు, యజ్ఞ యాగాదులతో కూడిన సాంప్రదాయ నిభందనలు వదలి, హద్దులు లేనటువంటి ప్రయోగాత్మకమైన మరియు సృజనాత్మకమైన ఆధ్యాత్మిక విలువలు కలిగిన జీవితాన్ని జీవిస్తుంది.

ఎప్పటి దాకా మానవులు ప్రపంచపు ఉపరితలములో పరిస్థితులను చూస్తూ వుంటారో వారికి నవ మానవాళి యొక్క నిజమైన సాధ్యత అర్థము కావు.

కాని నవ మానవాళి యొక్క ప్రకృతి అందరిలోను వున్నది. వాటిని బహిర్గతం చేయడానికి ఎప్పుడైతే ఆధ్యాత్మిక అవగాహన అనే నిప్పురవ్వ అంతరంగంలో రగులుతుందో వాటిని ఉపయోగించి సత్ఫలితాలను పొందగలుగుతారు.

మానవుని అంతరంగంలో ఎంత వినాశక పరిస్థితులలోనైనా ప్రేమ ఏదో ఒక రూపంలో వుంది. కామం, ద్వేషం, అత్యాశ యొక్క శక్తుల ద్వారా బాధలు పడి, గందరగోళ పరిస్థితులలో మానవుడు ఇరుక్కుంటాడో అప్పుడుకాని నవ మానవాళి యొక్క గుణాలు, లక్షణాలు ఉపయోగించడు. అందుకనే బాబా ఒక సందర్భంలో “ఇక చదవడం, వినటం ఆపి కార్యాచరణలో పెట్టడం మొదలుపెట్టు” అని అన్నారు.

### ప్రేమ అవధులు లేకుండా వుండాలి:

ప్రేమ యొక్క సత్ఫలితాలు అనుభవించడానికి అది ప్రతిబంధకాలు, ఎల్లలు లేకుండా వుండాలి. మానవ జీవితం అన్ని రంగాలలోను ప్రేమ అంతర్గతంగా వున్నది. కాని పరిమితంగాను, తన యొక్క ఆశ, అభ్యుదయేచ్ఛ ద్వారా, జాతి గర్వంలోను, సంకుచితమైన విశ్వాసము మరియు పోటీతత్వము, కుల, మత, దేశాభిమానాలలో ప్రేమ కలుషితమైపోయింది. మానవజాతి పునరుద్ధరింపబడాలి అంటే మానవ హృదయానికి తాళాలు విప్పి క్రొత్త దైవీ ప్రేమతో నింపాలి. ఏ ప్రేమైతే వ్యక్తిగత లేక సామూహిక





దురాశల నుంచి కడిగివేయబడినదో, బాబా ఆధ్యాత్మికత గురించి ఈ విధంగా చెప్పారు. “ఆధ్యాత్మికత అంటే జీవితాన్ని విరుద్ధాలలో కాక సమానత్వంలో సంపూర్ణంగా జీవించడమే”. దైవీప్రేమ ఒక్కటే మానవాళి యొక్క భవిష్యత్తుని ప్రతిబంధన లేకుండా పునరుద్ధరించగలదు. ఈ నవ మానవాళి ప్రేమ ఉప్పెనలో స్థాపితం అవగలుగుతుంది. ఈ ప్రేమ సద్గురువుల ద్వారా ఆధ్యాత్మిక మేలుకొలుపుకి దారితీస్తుంది.

అప్పుడే మానవాళి సహకారంతో, సామరస్యంతో జీవిస్తూ కర్మకాండలకి స్వస్తిచెప్పి ఆధ్యాత్మిక వివేకంతో సత్యమార్గంలో స్థాపించబడుతుంది. శాంతి, ఆనందాలతో అనంతమైన జీవనం సాగిస్తుంది.

### సూచన:

ఈ నవజీవనం ఎవరైనా జీవించగలరు. బాలుర వయస్సులో వున్నవారి నుంచి వయో వృద్ధుల దాకా వున్నవారు కృత నిశ్చయులై తమ జీవిత విధానంలో మంచి ఆధ్యాత్మిక పరివర్తన తెచ్చుకోవాలని కృతనిశ్చయులై ఉండాలి అంతే అని అనిపిస్తోంది.

# అక్షరాభ్యాసం

క్రాంతి మెహెర్, పావని మెహెర్‌ల కుమార్తె చిరంజీవి కృతి మెహెర్ అక్షరాభ్యాసం కోఠి మెహెర్ సెంటర్‌లో జూలై 27న నిరాడంబరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి నోరి మీనాక్షమ్మ, శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ బి. రామకృష్ణయ్య, శ్రీ ఎ.యస్. జగన్నాథ్ – కృతి మెహెర్ చేత కొత్త పలకపై అక్షరాలు జైబాబా అని అక్షరాలు దిద్దించారు.

# హెల్ప్ లైన్

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 తేదీలలో సికిందరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. **పత్రిక అందటంలో ఆలస్యమైతే** శ్రీ వి. ఆర్. కె. శాస్త్రి, హైదరాబాద్ (98492–42284), లేదా కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ వార్షిక, జీవిత సభ్యత్వం సక్రమంగా చెల్లించి సహకరించవల్సింది.**

# రమేష్ జంగ్లీకి మాతృవియోగం

బాబా ట్రస్టీ సభ్యులు రమేష్ జంగ్లీ (మెహెరాబాద్) గారి తల్లి శ్రీమతి ముక్తాబాయి 2012 జూలై 16న బాబాలో ఐక్యమయ్యారని బాబా ప్రేమికులు శ్రీ క్రాంతి మెహెర్ జెల్దా, హైదరాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

క్రొత్త పుస్తకం

# సర్వధర్మాన్ పరిత్యజ్య...




శ్రీ కేశవ్ నారాయణ్ నిగం హమీర్‌పూర్ జిల్లాకు చెందిన బాబా ప్రేమికుడు. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు శ్రీ కేశవ్ నారాయణ్ నిగం తన జీవిత చరిత్రను ఇంగ్లీషులో **మై లైఫ్ స్టోరీ విత్ అవతార్ మెహెర్‌బాబా** పేరుతో 1960వ దశకంలోనే గ్రంధస్తం చేశారు. ఆ రాసిన చిత్తు ప్రతిని ఆయన బాబాకు చూపించారు కూడా. ఇంగ్లీషులో వున్న ఈ పుస్తకాన్ని తెలుగులో **సర్వధర్మాన్ పరిత్యజ్య** శీర్షికతో మెహెర్‌బాబా పత్రిక తరపున ప్రచురించి 2012 జూన్‌లో విడుదల చేయడమైంది.

కేశవ్ నారాయణ్ నిగం తన జీవితాన్ని బాబా పాదాల చెంత అంకితం చేశారు.

శ్రీ నిగం గొప్ప మేధావి. ఆయన స్వాతంత్ర సమర యోధుడిగా జైలుశిక్ష అనుభవించాడు. హమీర్‌పూర్‌లో గొప్ప సంఘసేవకుడిగా, అడ్వకేటుగా, కీర్తిగడించాడు.

రాష్ట్ర సమాచార శాఖ డైరక్టర్‌గా పనిచేశాడు. జిల్లా పరిషత్ బోర్డు సెక్రటరీగా నిజాయితీగా తన సేవలు అందజేశాడు. ఆ దరిమిలా మెహెర్‌బాబా ఆయన్ని ఒక అరుదైన లెటర్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌తో హమీర్‌పూర్ జిల్లాలో బాబా సేవలో తన కార్యకర్తగా నియమించి నెలకు జీతంగా రూ.350 చొప్పున ఇచ్చారు. ఆయన హిందీలో వెలువడుతున్న పుకార్ పత్రికకు సంస్థాపక సంపాదకుడు. ఆ నియామకం కూడా మెహెర్‌బాబానే స్వయంగా చేశారు. మెహెర్‌బాబా నవజీవనంలో ఉన్నప్పుడు ఆ కార్యక్రమంలో పాల్గొనలేకపోయానేనన్న వ్యధతో, అవతారుని దర్శనం లభించడంలేదేనన్న విరహంతో 40 పాదాల పద్యాలు **మెహెర్ చాలీసాను** రాసి ఆలాపిస్తూ గడిపారు. ఈ గీతాలను బాబావారు స్వయంగా 10 సార్లుకు పైగా కేశవ్‌జీని అడిగి పాడించుకున్నారు. తన హృదయాన్ని దోచిన గీతమాలిక **మెహెర్ చాలీసా** అని మెచ్చుకోలుగా బాబా కేశవ్‌జీని పలుమార్లు అభినందించారు.మేను పులకరింపజేసే అనేక వాస్తవ జీవిత సంఘటనలు ఈ రచనలో కనిపిస్తాయి. కేశవ్‌జీ తన జీవితంలో అనుభవించిన అనేక ఉద్ధాన పతనాలను ఆసాంతం చదివిన పాఠకులు ప్రతి పదంలో తమ కళ్ళలో నీళ్ళు చిప్పరిల్లాయని చెప్పారు. బాబా ప్రేమికులందరికీ కేశవ్‌జీ ఆదర్శం. ప్రతిఒక్కరూ తప్పక చదవాల్సిన గ్రంథం, ప్రతి ఇంటా ఉండాల్సిన పుస్తకం..**సర్వధర్మాన్ పరిత్యజ్య.. వెల..రూ. 50. ప్రాప్తిస్థానం..కేరాఫ్ ఎడిటర్, మెహెర్‌బాబా మాస పత్రిక.**





## 'ఉగాది' సినిమాలో 'మబ్బుల్లో దాగున్నావా' అనువరుస

గుడి గుడిలో గాలించాను నీ కోసం ॥ మెహెర్‌బాబా
గుండెల్లో దాగున్నావా నా కోసం ॥ మెహెర్‌బాబా ॥ 3 సార్లు

నీవు నేను ఒక్కటేయని
గుండెల్లో ఉన్నావని
ఎరుక లేక జీవితకాలం
మౌనంగా రోదించాను ॥ గుడి గుడిలో ॥

ప్రతి జీవి నీ రూపమని
జీవ సేవ పరమార్థమనే
సాధనతో పాద ధూళిగ
నీ చరణం చేరాలని ॥ గుడి గుడిలో ॥

నీ పాదం తాకినంతనే
నీ వదనం చూసినంతనే
పరుల కొరకు మది తలచింది
దాన్నే ప్రేమంటారంట ॥ గుడి గుడిలో ॥
ప్రేమించే హృదయం ఉంటే
హృదయానికి కన్నులు ఉంటే
జగమంతా ప్రేమమయం
ఈ జగమే అనురాగమయం ॥ గుడి గుడిలో ॥

**పి.యస్.కె. శర్మ**

# సంస్కారములు

ఆధ్యాత్మిక జీవనప్రగతికి ఈ అవతార కాలంలో మెహెర్‌బాబా సంస్కారములు అనే అంశం గురించి తన సందేశాలలో విస్తృత సమాచారాన్ని ఇచ్చారు. హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లోని **వైయం.ఐ.ఎస్** ప్రాంగణంలో 2012 ఆగష్టు 15న బాబా ప్రేమికులు శ్రీ పి.రాజేంద్ర మెహెర్ – **మెహెర్‌బాబా ప్రవచించిన సంస్కారములు – సందేశాలపై** సా. 5.30 నుండి 8 వరకు ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక గోష్ఠిలో ప్రసంగించారు.

మెహెర్‌బాబా ఆగష్టు 2012



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

మా పూర్వీకులు ఇంటి పేరును మార్చి వుండాల్సింది. కానీ మార్చలేదు. ఫలానా కారణం వల్ల పేరు మార్చలేదని మాకు ఇదమిద్ధంగా తెలీదు. బహుశా నలుగురికీ తెలిసిన పేరు కాబట్టి కొత్తపేరు ఎందుకు అనుకొని వుండవచ్చు. మేము పార్శీలము. అప్పట్లో ముస్లింల పెత్తనం వుండేది. అందువల్ల కూడా అక్బర్ ప్రెస్ అన్న పేరుని మార్చి వుండకపోవచ్చు.

**ఇప్పుడు అక్బర్ ప్రెస్ చరిత్రలో కలిసిపోయింది. ఆ బిల్డింగ్ స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. మెహెరాబాద్ నుంచి ట్రస్టు ఆఫీసుకి వెడుతుంటే, బస్టాండ్ దాటాక, ఎడమ వైపున కొంచెం లోపలికి వెడితే ఆనాటి సాథే ఆవాసం దుకాణాల సముదాయం రూపంలో కనిపిస్తుంది. - అనువాదకుడు.**

పీలూకి జ్వరం వచ్చింది. ముట్టుకుంటే కాలిపోతోంది ఒళ్ళు. కూర్చోలేదు. పడుకోలేదు. పెద్ద పెద్ద డాక్టర్లని పిలిపించాడు హోమీ. ఎన్నో రకాల మందులు ఇచ్చారు. అయినా పీలూలో మార్పు రాలేదు. హోమీకి ఏం చేయాలో పాలుపోవటం లేదు. డాక్టర్లు మందులు మార్చారు. సూదులతో ఆమె ఒళ్ళు తూట్లు పడింది. అయినా పీలూ మూసిన కళ్ళు తెరవటంలేదు. మంచానికి అతుక్కునే వుంది.

ఇహ మా వల్ల కాదని పెదవి విరిచేశారు డాక్టర్లు. బ్రతకటం కష్టమని తేల్చి చెప్పారు. దగ్గర బంధువులకి కబురు పెట్టండి ఆఖరి చూపు దక్కుతుంది వాళ్ళకి అన్నారు. హోమి గుండె బ్రద్దలయింది. దిక్కుతోచలేదు. దీనులను కాపాడే ప్రభువు నువ్వేనయ్యా అంటూ మెహెరాబాద్‌కి పరుగెత్తాడు. బాబాని చూస్తూనే బోరుమన్నాడు. ప్రభువు ధైర్యం చెప్పాడు. నేనున్నానుగా అన్నాడు. అంతా నాపై వదిలేయి. అధైర్య పడకు అన్నాడు.

పీలూ నన్ను నమ్మింది. నాదగ్గరకే వస్తుంది చనిపోతే కూడా. అయినా నీకెందుకు చింత. నేనున్నానుగా. ఇంటికి వెళ్ళు. పీలూ దగ్గరే వుండు. మంచి వైద్యం చేయించు అని అన్నారు. అంతే హోమీ సాథా మళ్ళీ నగర్ దారి పట్టాడు. అతగాడు మెహెరాబాద్ పొలిమేరలు దాటకుండానే బాబావారిలో చలి జ్వరం లక్షణాలు కనిపించాయి. చలి తట్టుకోలేక పోతున్నానన్నారు. దుప్పట్లు కప్పారు. ఇవి సరిపోవని బాబావారు అనటంతో, రెండు మూడు రగ్గులు కప్పారు. అయినా బాబావారి వణుకు తగ్గలేదు. కాసేపాగి చూస్తే వళ్ళు సలసలా కాలిపోతుంది. పెనంలా మాడిపోతుంది. మండలివారికి కాలు చేయి ఆడలేదు. ఏమయింది బాబా! ఏం చేయాలో చెప్పు బాబా అని కొట్టుకు పోయారు. అంత బాధలోనూ బాబావారు చిరునవ్వు నవ్వారు తప్ప, బదులు చెప్పలేదు. రెండు గంటలసేపు బాధతో తల్లడిల్లి పోయారు. బాబావారి శరీరక బాధచూసి మండలివారు కంటతడి పెట్టారు. బాబా త్వరగా కోలుకో అని ప్రార్ధించారు. వాళ్ళ ప్రార్ధనని పరంధాముడు విన్నట్లున్నాడు. నగర్ నుంచి కబురు వచ్చింది. పీలూ జ్వరం తగ్గిందట. లేచి కూర్చొని మాట్లాడుతోందట. డాక్టర్లకి ఆమె పరిస్థితి అర్ధం కాక తికమక పడ్డారట. ఈమె బ్రతికిందీ అంటే అది దైవ మహిమే. మా మందుల ప్రభావం కానేకాదు అన్నారట. ఈ శుభవార్తని బాబావారి చెవిని వేద్దామనుకొనేసరికి బాబావారు సరదాగా నవ్వుతూ కనిపించారు. ఏమిటీ బాబావారికేనా సుస్తీ చేసింది ఇప్పటిదాకా అనుకోవాల్సి వచ్చింది చూసేవారికి.

మహత్యాలు చేయనంటూండే బాబావారు ప్రేమికుల సుఖం కోసం ఎంత కష్టాన్నైనా అవలీలగా భరిస్తారనటానికి హోమీ సాథా భార్య కథ ఓ చిన్న ఉదాహరణ.

మానవాళి సముద్ధరణ కోసం అవతరించిన పరమాత్ముడు శారీరకంగా ఎంత కష్టపడతాడో అన్న దానికి కూడా ఈ కథ ఓ ప్రత్యక్ష సాక్ష్యం.

డిసెంబరు 10వ తేదీన ఆఘూ ఆలీ ప్రస్తావనవచ్చింది. ఆ చిన్నారి ఎంత బాధపడుతున్నాడో. అనుకొన్నారందరూ. బాబావారంటే ప్రాణం వాడికి. బాబాని విడిచి క్షణమైనా వుండలేడు. ఎన్నిసార్లు తండ్రి బలవంతాన తీసుకుపోయినా, ఎలాగో అలాగ తప్పించుకొచ్చేవాడు. కానీ ఇప్పుడేమో బాబావారే స్వయంగా వాడిని తండ్రితో పంపేశారు. వాడి కథ వింటుంటే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. అయినా బాబావారికి ఏమీ పట్టినట్లులేదు. ఇలా తలోరకంగా అనుకొన్నారు. ప్రేమికుడిని బాధపెట్టడం భగవంతుడికి ఓ సరదా. భక్తుడికి పరీక్ష పెట్టడం, విలవిలలాడేలా చేయడం విసిగి వేసారిపోయిన ప్రాణిని దగ్గరకు తీసి లాలించడం, ఇదంతా నీకోసమే చేశాననడం భగవంతుడికి అలవాటు. ప్రతి అవతార కాలంలోనూ అంతే. బాబావారీ మాటే చెప్పారు. ఆవాళ ఇంత స్పష్టంగా కుండ బ్రద్దలుగొట్టినట్లుగా కాదనుకోండి. ఇంతకీ బాబావారేమన్నారంటే...

ఆలీ బాధపడుతున్నాడని నాకు తెలుసు. వాడే కాదు అందరూ బాధపడుతున్నారు. ఐనాసరే మిమ్మల్ని కష్టాల్లో పడేసి పిండేస్తాను. ఇంకోమాట ఇక్కడ మెహెరాబాద్‌లో ఎవ్వరూ సుఖంగా లేరు. ప్రతివాళ్ళు ఎదో ఒక రకంగా రాచి రంపాన పడుతున్నారు. హైరానా పడుతున్నారు. నా సంగతి అంటారా? చింతలు బాపే బాబాకి చింతలు వుంటాయా ఏమిటీ అని అనుకొంటున్నారేమో! అదేం లేదు. చికాకులు నన్నూ పీడిస్తున్నాయి. నేను ఎంతగా వేధించబడుతున్నానో చెప్పలేను. అది మీరు ఊహించలేరు అని బాబావారు శెలవిచ్చారు.

ఈమాట వింటుంటే నిన్నటి పీలూ జ్వరం సంగతి గుర్తుకువచ్చింది అందరికీ. ఆ జ్వరాన్ని తనపైకి తెచ్చుకుని రెండు గంటలపాటు బాబావారు నరకయాతన పడుతుంటే కళ్ళారా చూశారు. అందుకనే మెహెరాబాద్ వాసులకి బాబావారి మాటలు ఆశ్చర్యం కలిగించలేదు. అయితే ఏంచేయాలో పాలుపోలేదు వాళ్ళకి.

ఆధ్యాత్మిక మార్గం పూలబాట కాదన్నారు బాబా. ఎంత దీక్షగా ధ్యానం చేసినా, గమ్యం చేరేవరకు ఎన్నో పరీక్షలకి తట్టుకోవాలన్నారు. ఫరీద్ శక్కర్ గంజ్ కథ చెప్పారు. 14 సంవత్సరాలు అన్నపానాదులు లేకుండా తపస్సు చేశాడు.

నాల్గవ భూమిక చేరాడు. కానీ ఆ యోగి తప:శక్తి పిచ్చుకలకే పరిమితం అయ్యింది. అంటే ఫరీద్ శాప మహిమకి పిచుకలు చస్తాయి. ఆయన శాప విముక్తి చేయగానే అవి లేచి ఎగిరిపోతాయి. పిచ్చుకలపై ఫరీద్‌గారి ప్రజ్ఞ ఓ సద్గురువు కంట పడింది. చెట్టు నీడన కూర్చొన్నాడు ఆ సద్గురువు. చెట్టుపై వాలాయి పిచుకలు. వెంటనే ఫరీద్ శపించాడు. “పిచుకలారా! మీరంతా చచ్చిపోవాలి”, అన్నాడు. అంతే పాపం పిచుకలన్నీ చచ్చిపోయాయి. చెట్టునుంచి పడిపోయాయి. ఈ దృశ్యం చూసిన ఫరీద్ యోగి కించిత్ గర్వించాడు. ఆహా! నా తపస్సు మహిమ అనుకొన్నాడు. ఆ పిచుకలకి ప్రాణబిక్ష పెట్టాడు. పిచుకలు జీవించుగాక!, అని యోగి అనడం, ఆ పక్షులు రెక్కలు విప్పుకొని ఎగరడం ఒకేసారి జరిగింది. ఇదంతా గమనిస్తున్న సద్గురువు రెండు చురకలు వేశాడు. నువ్వు చేసిందీ ఓ ఘనకార్యమేనా అని ఎద్దేవా చేశాడు. పిచుకలపైనా నీ ప్రతాపం అన్నాడు. ఖంగుతిన్నాడు యోగి. కానీ సద్గురువు మాటలు పట్టించుకోలేదు.

ఒకరోజున నీళ్ళు తోడుతున్న అవ్వ కనిపించింది ఫరీద్‌కి. బావిలోకి బొక్కెన వేస్తోంది. పైకి లాగుతోంది. గుక్కెడు నీళ్ళు రావటంలేదు. ఇలా చాలాసార్లు జరిగింది. ఇది చూస్తున్న ఫరీద్ ఆశ్చర్యపోయూడు.

ఐదవ భూమికలోవున్న ఆ అవ్వ..చంపేయడం..తిరిగి బ్రతికించడం కన్నా ఇది మంచిదేలా అంది. దాంతో ఫరీదు ఆలోచలో పడ్డాడు. అంటే, ఎందుకూ కొరకావని అర్థమయ్యింది. ఈ మాటే కదా అడవిలో కనిపించిన సద్గురువు చెప్పింది కూడా. అంతే జ్ఞానోపదేశం చేయగల గురువు కోసం బయలుదేరాడు. దేశదేశాలు గాలించి ఓ సద్గురువు





పంచ చేరి, ఆయన కృపవల్ల తానూ ఓ సద్గురువు అయ్యాడు, అని బాబావారు ఫరీద్ శక్కర్ గాజ్ కథ ముగించారు.

‘మెహెర్ మెసేజ్’ పత్రిక ప్రచురణ సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ డిసెంబరు నెలలోనే మొదటి సంచిక విడుదల చేయాలన్నది కె.జె. దస్తూర్ సంకల్పం. ఆ మాటే బాబావారికి చెప్పాడు. పత్రిక ప్రచురణలో తీసుకోవల్సిన మెళుకువల్ని బాబావారు డిసెంబరు 11న వివరించారు. మెహెర్ మెసేజ్ కేవలం ఆధ్యాత్మిక సంగతులకే పరిమితం కావాలన్నారు. అలా అయితేనే పత్రికపై తమ ‘నజర్’ వుంటుందన్నారు. సామాజిక, రాజకీయ సమస్యల గురించి ఒక్క మాటకూడా రాయకన్నారు. ఇది ఆధ్మాత్మిక పత్రిక కాబట్టి రాజకీయ, సామాజిక విషయాలకు అందులో చోటుండకూడదన్నారు. ‘అలాగే బాబా’ అన్నాడు దస్తూర్ మహాశయుడు.

టోకాకి వెళ్ళక పూర్వం, బాబావారు సమాధి గొయ్యిలో నిద్రపోయేవారు. మళ్ళీ ఇప్పుడు కూడా ఆ గొయ్యిగది నా శయన మందిరం అన్నారు. డిసెంబరు 13 నుంచి అక్కడే పడుకుంటామన్నారు. బాబావారు ఈ మాట అన్న కాసేపటికి ఆఘూ ఆలీ తండ్రి ప్రత్యక్షమయ్యాడు. కొడుకు ఇంటిలోనుంచి పారిపోయాడట. ఇక్కడికేమయినా వచ్చాడేమోనన్న ఆశతో వచ్చాడట. ఆఘూ రాలేదని విని హతాశుడయ్యాడు. ఎంతో ఆశతో ముంబాయి నుంచి వచ్చాను. ఎక్కడున్నాడు, ఏంచేస్తున్నాడో అని తల్లిడిల్లిపోయాడు. మండలివారు అతన్ని ఓదార్చారు.

బాధపడకు ఆఘూకి ఏం కాదు. క్షేమంగా వుంటాడు ఎక్కడున్నా అని ధైర్యం చెప్పారు. ఒకవేళ ఆఘూ కనుక మెహెరాబాద్‌కి వస్తే, ఇక్కడే వుండనీ, వాడికి బాబా అంటే ఇష్టం. బాబావారికీ వాడన్నా ఇష్టమే. ఇక్కడ వాడికి ఏలోటూ వుండదు అని నచ్చచెప్పారు. ఏ కళనున్నాడో మండలి మాట విన్నాడు. ఈసారి వాడు ఇక్కడికి వస్తే, నాకు అభ్యంతరం లేదు. వాడిని ఇక్కడే వుండనిస్తాను. వాడిని బలవంతంగా ముంబాయికి తీసుకుపోను అన్నాడు. మండలివారి ఆనందానికి పట్టపగ్గాలు లేవు ఆవేళ. తండ్రిలో ఈ మార్పు కోసమే కళ్ళుకాయలు చేసుకొని చూస్తున్న కొడుకు మర్నాడు రానే వచ్చాడు. హమ్మయ్య నాన్నే మనస్సు మార్చుకొన్నాడు. నేను ఇహ బాబావారి దగ్గరే వుండవచ్చును నిర్భయంగా అన్న ధీమా ఆ కుర్రాడిలో కన్పించింది. అంత ధైర్యం వల్లనే వాడు ఇంటిలోనుంచి పారిపోయాడు. బాబాను వెతుక్కొంటూ మెహెరాబాద్‌కి వచ్చాడు. ముంబాయి ఇక్కడికి చాలా దూరం కదా. మరి ఈ కుర్రాడికి దారి ఎలా తెలిసిందో, ఎలా రాగలిగాడో అని కొందరు అంటే, బాబాను నమ్మిన వాడికి దారి ఇంకోళ్ళు చూపించాలా ఏమిటీ, బాబాయే చూపిస్తాడు అన్నారు. ఇంకొందరు ఏది ఏమయినా ఆఘూ ఆలీ సామాన్యుడు కాదు. కారణజన్ముడన్న భావన గట్టి పడింది అందరిలో.

ఆఘూ ఆలీయే రాగలిగితే మిగిలిన ప్రేమాశ్రమం పిల్లలు రాకుండా వుండ గలరా,

తల్లితండ్రుల కళ్లు కప్పి చాలామంది వచ్చారు. అందుకనే డిసెంబరు రెండవ వారంలో ఆశ్రమం స్కూలు పిల్లలతో కళకళలాడింది.

డిసెంబరు 16న శంకరనాథ్ తన మనస్సులో మాట బాబావారి చెవినివేశాడు. కాశీ పుణ్యక్షేత్రంలో శేష జీవితం గడపాలని వుంది అని చెప్పాడు. ప్రభువు శయన మందిరం ప్రక్కనే వున్న సాధక ఆశ్రమంలో ఏకాంతంగా వుంటున్నాడితడు చాలా రోజులుగా. బాబావారతన్ని ఎన్ని పరీక్షలు పెట్టారో చెప్పలేము. భక్తితో, శ్రద్ధతో ఆ పరీక్షల్లో నెగ్గాడు. శంకర్‌నాథ్ పట్టుదల, విధేయత అందర్నీ అబ్బురపరిచాయి. ఎప్పుడూ నిర్లిప్తంగా వుంటూ, పట్టుమని రెండు మాటలు మాట్లాడేవాడతను. ఆ మర్నాడు బాబా తన సోదరుడు జాల్ సహాయం మాత్రం తీసుకుని ఆశ్రమ బాలుర పాయిఖానాలు శుభ్రపరచే పనిని చేపట్టారు. బాబా ఈ పనిని గురించి మండలివారికి వివరిస్తూ ఇలా అన్నారు.

సద్గురువులది ఉన్నతస్థితి. అయినా వారు చీపురుపట్టి మురికి మలినం శుభ్రంగా తుడిచేస్తారు. సద్గురువులు తుడిచే మలినం పాపుల చెడ్డ సంస్కారాలు. మరి నేను ఇక్కడ మెహెరాబాద్‌లో కళ్ళకి కనిపించే మలినాన్ని కూడా తొలిగిస్తున్నాను. పాయఖానాలు, మూత్రశాలలు కడుగుతున్నాను. ఈపని అంటే నాకెంత ఇష్టమో తెలుసా? నా దృష్టిలో ఎంత ఉత్కృష్టమైనదో ఊహించగలరా? అబ్బే! ఇది మీకెప్పటికీ సాధ్యం కాదు. నేను పనిచేసే పద్ధతిని మీరెప్పుడు అర్థం చేసుకోగలుగుతారో కదా! అన్నారు.

ఆ రోజు మధ్యాహ్నం మూడింటికి, మెహర్జీ తండ్రి చెప్పాపెట్టకుండా వూడిపడ్డాడు. వెంట నలుగురు పార్శీ పురోహితులున్నారు. వాళ్ళెందుకు? ఏదో పెద్ద పనిపై వచ్చాడీ పెద్దమనిషి అనుకొన్నారు.

అతని రాకని గమనించినవాళ్ళు మనిషి కోపంతో వూగిపోతున్నాడు. నా కొడుకు ఎక్కడ? నా కొడుకు ఎక్కడ అని అడుగుతున్నాడు. బాబావారి ప్రేరణతో మెహెర్జీ సన్యాసం పుచ్చుకొన్నాడని విన్నాడట. తల గొరిగించుకొన్నాడు, కాషాయ బట్టలు వేసుకొంటున్నాడు అని ఎవరో చెప్పారట. ఆ మాట నమ్మాడు. అమ్మో! నా మెహెర్జీ సన్యాసం పుచ్చుకొన్నాడా! వాడికేమి కష్టం వచ్చింది. వాడిని మళ్ళా మా మతంలోకి తీసుకురావాల్సిందే అనుకోన్నాడు. అందుకనే నలుగురు పార్శీ పురోహితుల్ని తీసుకువచ్చాడు.

కానీ కొడుకు ఎదురుపడగానే అవాక్కయ్యాడు. వీడేమో సన్యాసం పుచ్చుకొన్నాడని అందరూ అన్నారు. మరి వీడు శుభ్రంగా కనిపిస్తున్నాడే. అంటే నేను విన్నది నీలి వార్త అన్నమాట అని కాస్తంత ఊపిరి తీసుకొన్నాడు. ఏమో బాబు, ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు. మన జాగ్రత్తలో మనం ఉండాలి అనిపించింది. అంతే వెంటనే బాబావారికి చెప్పేశాడు. మెహెర్జీ నా పెద్ద కొడుకు. కుటుంబ బరువు బాధ్యత వాడిదే. అందుకని పిల్లాడిని ఇంటికి తీసుకుపోతానని అన్నాడు.

ఏ తండ్రి మాటకీ అడ్డం చెప్పని బాబావారు ఈ తండ్రి మాటకీ అడ్డం చెప్పలేదు. నీ





ఇష్టం, నీ పిల్లాడు అన్నారు. మెహెర్జీ మేలిమి బంగారం. వాడిని పంపాలంటే మనస్సు చివుక్కుమంటోంది. అయినా వాడు నీ కొడుకు. తీసుకు వెళ్ళాలంటే తీసుకువెళ్ళు అన్నారు. తమకు అభ్యంతరం లేదన్నారు. మెహెర్జీ మొహం విప్పారింది. పాపం మెహెర్జీ మొహం చిన్నబోయింది. వాడికి బాబాని వదలి వెళ్ళటం ఇష్టంలేదు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. బాబావారు దగ్గరకు తీసుకొని ఓదార్చారు. బాధపడకు అన్నారు. నాన్న రమ్మంటున్నారు కదా. తప్పులేదు వెళ్ళు అన్నారు. నా ఆశీస్సులు నీకు ఎప్పుడూ వుంటాయి బెంగపెట్టుకోకు. వెళ్ళిరా. ఇది నా ఆజ్ఞ అన్నారు. నువ్వు నన్ను వదిలిపెట్టినా నేను నిన్ను వదిలిపెట్టను. నీవెంటే నీకు నీడగా వుంటాను అని ధైర్యం చెప్పారు. నేనంటే నీకిష్టమేనా అని అడిగారు. ఓ ప్రక్కన దుఃఖం ముంచుకువస్తున్నా "ఆ! నాకు బాబావారు అంటే ఇష్టం" అన్నాడు మెహెర్జీ. "నన్ను ప్రేమిస్తున్నావా?" "ఆ బాబా! మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఆరాధిస్తున్నాను. అందుకనే ఇక్కడ వుండాలనుకొంటున్నాను". నేనంటే అంత ఇష్టమయితే నేను చెప్పిన ప్రకారం చేయి. నాన్నతో ఇంటికి వెళ్ళు. నీతో వుంటాను ఎప్పుడూ, ప్రేమ కంటే విధేయత గొప్పది. మరచిపోవద్దీ సంగతి. మెహెర్జీకి ఏడుపు ఆగలేదు. భోరుమన్నాడు. బాబావారు వాడి భుజం తట్టారు. దగ్గరకి తీసుకొని లాలించారు. ధైర్యం చెప్పి, తండ్రితో ఇంటికి పంపారు.

డిసెంబరు 19వ తేదీ ఉదయం కాకాబారియా వచ్చారు. ప్రభువు పాదసేవ చేస్తూ జీవించి తరించాలన్నది అతని ఆశ. ఇప్పటి వరకు ఆ ఆశ పేరాశే అయింది. ఎన్నిసార్లు వచ్చాడో గంపెడాశతో. వచ్చిన కాసేపటికే ఇక్కడేం చేసున్నావ్, బొంబాయికి ఎప్పుడు వెళతావు అని బాబావారు అనటం, అతగాడు తిరుగు ప్రయాణం కట్టడం ఓ రివాజు అయ్యింది. చూసేవాళ్ళకి అయ్యో అనిపించేది. ఎంత ఆనందంతో వచ్చేవాడో అంతకి రెట్టింపు దుఃఖం దిగమ్రింగుతూ వెనుతిరిగేవాడు.

మరి ఈసారి ఏమవుతుందో, బాబావారు ఈసారి ఏ పరీక్ష పెడతారో అనుకొంటూ మెహెరాబాద్‌లో అడుగుపెట్టాడు. ప్రభు దర్శనం చేశాడు. బాబావారు ప్రసన్నవదనంతో కనిపించారు. 'మళ్ళీ వచ్చావన్నమాట' అన్నారు.

కాకా తల పంకించాడు. మౌనంగా నిలబడ్డాడు. 'ఈసారి, నీ చెప్పులు నాకు సరిపోతాయని కొంటాలే అన్నారు. చెప్పులేమిటి. ఆ కథ ఏమిటి అని అనుకొంటున్నారా! అయితే వినండి.

మన పాదరక్షలు, అవే చెప్పులు పెద్దవి అయినా నడవ లేము, చిన్నవైనా నడవ లేము. అంటే సరైన సైజు చెప్పులు మనకి కావాలి. అంటే అవతారుని సన్నిధిలో, మనోనాశ్ కోసం ఎదురు చూస్తూ జీవించాలన్న మనం ఆ అదృష్టానికి నోచుకోవాలి. ప్రభువు మాట ప్రకారం, ఎదురు చెప్పకుండా నడుచుకో గలగాలి. విధేయత, భక్తి, శ్రద్ధ సమపాళ్ళలో వుండాలి. ఈ యుగావతారుని సందేశం – సేవలో పరమార్ధత కాబట్టి,

సేవలో తరించడానికి సన్నద్ధంగా వుండాలి.

నీ చెప్పులు నాకు సరిపోతాయా అని అనుకొంటాను అనటం ద్వారా బాబావారు కాకాకి కొండత ధైర్యాన్ని ఇచ్చారు. ఇహ ఇక్కడ నువ్వు ఉండవచ్చులే అని చెప్పకనే చెప్పారు. ఇదే కదా కాకాబారియా కోరుకొంటున్న వరం. అతగాడికి ఇంతకంటే ఇంకేమి కావాలి? అమ్మయ్య నా నిరీక్షణ ఫలించింది అనుకొన్నాడు. ఈ సంతోషం, ఆనందం చెరగకుండా ఇలాగే వుండనీయి బాబా అని ప్రార్థించాడు.

మౌనమూర్తి భక్తుడి కోరిక విన్నారో లేదో తెలీదు. భక్తుడికి మాత్రం నా ప్రభువు నామాట ఇహ కాదనడన్న ధీమా వచ్చింది. కాకాబారియా హాయిగా ఊపిరి పీల్చుకొంటున్నాడు. ఆశ్రమం పనుల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. ఇహ నాకే ఇబ్బందీ రాదు. నన్ను వెనక్కి పొమ్మని బాబా అనరు ఇహ మీదట అన్న నమ్మకం కుదిరింది. మనస్సులో మాట ఎవరికీ చెప్పలేదు. ఎందుకూ! నలుగురికీ చెప్పడం అనుకున్నాడో లేక బాబావారు ఎప్పుడు ఏం చేస్తారో ఎవరికి తెలుసు అనుకొన్నాడో ఏమో కానీ, తన మనస్సులో మాట ఎవరికీ చెప్పలేదు.

హాయిగా నిద్ర మాత్రం పోతున్నాడు. రెండు రోజులు గడిచాయి. 21వ తేదీ రాత్రి మంచం ఎక్కుతుంటే బాబావారి పిలుపు వచ్చింది. “నిద్రపోతున్నావా ఇక్కడ” అన్నారు. ఎందుకిలా బాబావారు అడుగుతున్నారో అర్థం కాక బిత్తర చూపులు చూశాడు. అదేమీ పట్టించుకోలేదు బాబా. ముంబాయి వెళ్ళు అన్నారు.

‘మెహెర్ మెసేజ్’ పత్రికని నా ప్రేమికులకి పంచిపెట్టు అన్నారు. పాపం! కాకా నీరు కారిపోయాడు! ఇది ఇంకో పరీక్షా నాకు అనుకొన్నాడు. ఎదురు ప్రశ్న వేయకుండా ముంబాయి దారి పట్టాడు. ఏదో ఒక రోజుకి నా కోరిక తీరకపోతుందా అనుకొన్నాడు. నన్ను సానపట్టడానికే నాకీ తపన, మూగ వేదన కల్గిస్తున్నారు. ప్రభువు పాదాల దగ్గరకి చేరే సుదినం త్వరగా వస్తే బాగుండును అని అనుకొంటూ కాకాబారియా ప్రభువుకు అంజలి ఘటించాడు. భగవంతుడు ఎక్కడున్నాడు? ఎలా కనిపిస్తాడు? ఈ ప్రశ్నలకి జవాబు వెతకడంలోనే మనిషి జన్మ గడిచిపోతోంది. ఎన్నో జన్మలు ఎత్తాల్సివస్తోంది. అయితే మెహెరాశ్రమం గోపికలకి మీకెందుకూ చింత? నేనుండగా చెంత? అని బాబావారే స్వయంగా భగవంతుడి ఉనికి గురించి డిసెంబరు 20వ తేదీన చెప్పారు.

భగవంతునిలోనే అన్నీ వున్నాయన్నారు. సర్వం భగవంతుడే అయినా భగవంతుని గురించి తెలుసుకోవాలంటే సద్గురువు సహాయమవసరమన్నారు.

భగవదనుభూతిని పొందాలన్న సద్గురువు చేయూత అవసరమేనని స్పష్టం చేశారు. ఓ కథ చెప్పారు.

**(సశేషం)**





# మెహెరస్థాన్ ధర్మశాల సప్తమ వార్షికోత్సవాలు



Beloved's Bonze statue in Meherasthan Kovvur, W.G. Dist, A.P. India

మెహెరస్థాన్ ధర్మశాల సప్తమ వార్షికోత్సవాలు 2012 జూలై 28, 29 తేదీలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను డా॥ వై. విజయసారథి, శ్రీ జి. లక్ష్మీనారాయణ నిర్వహించారు.

జూలై 28న శనివారంనాడు తాడేపల్లిగూడెం సెంటర్ బాబా ప్రేమికులు నిర్వహించిన కోలాటం – భజన కార్యక్రమం అలాగే ఏలూరు సెంటర్ శ్రీమతి పార్వతీ రామచంద్రన్ & పార్టీ వారి మెహెర్ లీల శాస్త్రీయ నృత్య రూపకం పలువురిని ఆకర్షించాయి. శ్రీ మెహెర్ ప్రకాష్ కంప్యూటర్‌పై పర్వర్ధిగార్ – పశ్చిమ గోదావరి ప్రస్థానం పేరిట చక్కని సమాచారాన్ని సంకలనం చేసి ప్రదర్శించారు.

ఈ సందర్భంగా శ్రీ జి.లక్ష్మీనారాయణ (తాడేపల్లిగూడెం) రాసిన సప్త వాస్తవాలు (The Seven Realities),మెహెర్ కిరణాలు (Beams from Meher Baba) తెలుగు సేత శ్రీ బాలగోపాల భాస్కరరాజుగారి గ్రంధాలను మెహెర్‌బాబా ట్రస్టు సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ ఆవిష్కరించారు.

శ్రీ వై.ఎస్.రావ్, కార్యదర్శి నివేదిక సమర్పించారు. జూలై 29 ఆదివారంనాడు పురవీధుల గుండా బాబా చిత్రపటంతో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

శ్రీ కోడూరి ప్రసాద్, శ్రీ యం. మల్లిఖార్జునరావు, శ్రీ యు.బాపిరాజు, డా॥ ఆర్.జయసూర్యలతో పాటు ఉత్తరాది నుండి వచ్చిన పలువురు బాబా ప్రేమికులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు.

బాబా ట్రస్టీ సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రధానోపన్యాసంలో అనేక ఆసక్తికర విశేషాలు వెల్లడించారు. విచ్చేసిన అతిధులకు శ్రీ కె.హెచ్.కె.ప్రసాద్, శ్రీమతి శారద జ్ఞాపికలను బహూకరించారు.

# ఖమ్మం-ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు



మంజిల్-ఇ-మీం నాటికలోని పాత్రధారులు

## శ్రీ పి.యస్.కె. శర్మ, హైదరాబాద్.

### మా ప్రత్యేక ప్రతినిధి

ఖమ్మం బాబా కేంద్ర స్వర్ణోత్సవ వేడుకలు 2012 ఆగస్టు 10, 11, 12 తేదీలలో ఘనంగా జరిగాయి. అమెరికా, బ్రిటన్, జపాన్, ఆస్ట్రేలియా, ఇరాన్ దేశాల నుండి, అలాగే మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్‌ల నుండి, తెలుగువారు అన్ని ప్రాంతాల నుండి విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రాంగణంలో అవతార్ మెహెర్‌బాబా ట్రస్టు అహ్మద్‌నగర్ వారు బాబా సాహిత్య పుస్తక ప్రదర్శన ఆగస్టు 5 నుండి 12 దాకా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనశాలను స్థానిక మునిసిపల్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసరావు ప్రారంభించారు.

ఆగస్టు 10న ఖమ్మం బాబా సెంటర్ ప్రాంగణంలో బాబా ప్రేమికులు శ్రీ దిగంబర్ గాడేకర్ సప్తవర్ణ పతాకావిష్కరణ చేసి, బాబా ప్రార్థనలు, ఆరతి ఆలాపించి సెంటర్ స్వర్ణోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ మూడ్రోజుల వేడుకలకు ప్రత్యేకంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌కు చెందిన **హరిరాం బ్యాండు పార్టీ** మధురమైన సంగీతాన్ని అందజేశింది. అనంతరం ఖమ్మం కేంద్ర బాలికలు సాంప్రదాయ నృత్య రీతులతో ఆహ్వానితులందరికీ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబా ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ పంపిన సందేశాన్ని





శ్రీ యం. మల్లికార్జునరావు, హైదరాబాద్ చదివి వినిపించారు. ఆ దరిమిలా వరుసగా మూడు రోజులు మెహెర్‌బాబా వారి ప్రేమ సందేశాలపై పలువురు వక్తలు ప్రసంగించారు. బాబా తన సందేశంలో ప్రేమ, విధేయతల గురించి పలుమార్లు తెలియజేశారు. భగవంతుని చేరుకోవడమే మానవ జీవిత లక్ష్యం కావాలన్నారు మెహెర్‌బాబా. ఈ విషయాలనే బాబా అనేక విధాల తన సందేశాలలో వివరించారు. ఆ మాటలను ఈ మూడ్రోజుల స్వర్ణోత్సవ వేడుకలలో సుమారు 30 మంది బాబా ప్రేమికులు చక్కగా వివరించారు. కాగా, మెహెర్‌బాబా ఇచ్చిన **'నా ఇచ్ఛ' ('మై విష్')** గురించి ముంబాయి నుండి విచ్చేసిన శ్రీ సైరస్ యం.ఖంభాటా చాలా చక్కగా స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా, ఆకర్షణీయంగా వివరించారు. అలాగే శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ, ట్రస్టీ సభ్యులు ప్రధానంగా బాబా సూచించిన **విధేయత** గురించి క్లుప్తంగా ప్రస్తావించారు. – తాను చిన్నతనంలో చాలా భాగం బాబా సమక్షంలోనే గడిపానన్నారు. ఒకసారి మెహెరాబాద్‌లో, బాబా సమక్షంలో వుండగా తనని బాబా ఒక ప్రక్కగా వచ్చి కూర్చోమన్నారు. ఆ మేరకు తాను బాబా కూర్చున్న సోఫా ప్రక్కనే కూర్చున్నానన్నారు. ఇంతలో ఒక ప్రేమికుడు తన కుటుంబ సభ్యులందరితో కల్సి బాబా దర్శనార్థం మండలి హాలులోకి వచ్చాడు. బాబా అతడిని కుశల ప్రశ్నలు వేస్తుండగా, వాళ్ళకి బాబాతో ప్రశాంతంగా, ఏకాంతంగా మాట్లాడే అవకాశం ఇద్దామన్న ఉద్దేశ్యంతో తానుగా మండలిహాలు నుండి బయటకొచ్చేసానన్నారు. తిరిగి వాళ్లంతా వెళ్ళిపోయాక, తన మానాన వెళ్ళి యధాప్రకారం బాబా ప్రక్కనే కూర్చున్నానన్నారు. ఇది బాబాకు నచ్చలేదు. ఎందుకు అలా బయటకు వెళ్ళిపోయావ్? అని బాబా నన్ను గట్టిగానే మందలించారు. ఆ సమయంలో అందుకు నా దగ్గర తగిన సమాధానం లేదు. నీళ్ళు నమిలాల్సి వచ్చిందని మెహెర్‌నాథ్ అన్నారు. ఎవరొచ్చినా బాబా చెప్పేంత వరకూ కూర్చున చోట నుండి కదలకూడదన్నది బాబావారి ఆదేశం.



మంజిల్-ఇ-మీం నాటికలోని సన్నివేశం



బాబా చెప్పింది తు.చ. తప్పక పాటించడమే **'విధేయత'** అవుతుందని ఆయన గుర్తుచేశారు.

అనేక మంది ఉత్తరాది ప్రేమికులు ప్రసంగించారు. కాగా, తెలుగువారిలో ప్రధానంగా శ్రీ బి.రామకృష్ణయ్య, శ్రీ టి.నాగేశ్వరరావు, శ్రీ యం. వెంకట్ కార్యక్రమ నిర్వాహకులుగా వుంటూ బాబా సందేశాలు వివరించారు. అలాగే, శ్రీ మెహెర్ ఈసా, శ్రీమతి శివ నాగేశ్వరీ ప్రసాద్, శ్రీ కిలారి నాగార్జున, శ్రీ యం. పనసన్న, శ్రీమతి జి.సుబ్బలక్ష్మి, శ్రీ బి.క్రిష్ణయ్య తదితరులు ప్రసంగించారు.

అలాగే, బాబా భజనలు, యక్షగానాలు, కవ్వాలీలు, నృత్యాలు, బృందగానాలతో ఆ మూడ్రోజులు ఖమ్మం నగరమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో అలుముకుందని చెప్పాలి. శ్రీ సి.వై.చింతామణి బృందం, 'పండుగ' –శ్రీ కె.వి.రమణ & పార్టీ, శ్రీ గోపీ & పార్టీ, శ్రీ మల్లిక్ బృందం, శ్రీ జి.యస్.ప్రకాశరావు, శ్రీ మదన్ గోపాలు, శ్రీ లక్ష్మణ్ & సత్తయ్య, మెహెర్ డివైన్ ఆర్కెస్ట్రా –శ్రీ శ్రీనిబాబా & పార్టీ, శ్రీ బి. విజయకుమార్, శ్రీమతి గిరిజారాణి, పెరికేడు సెంటర్ బృందం – ఇలా అనేక మంది భజనలు, నృత్యగీతాలతో అవతారుని ప్రేమికులను అలరించారు.

ఐతే, ఇంతమంది వక్తలు, భజన, నృత్య బృందాలకు సమయం కేటాయించడంలో నిర్వాహకులు సమయపాలనలో ఇబ్బందిపడ్డారనొచ్చు. కొంతమంది వక్తలకు వారికి కేటాయించిన సమయంలో మార్పులు జరిగాయి. తనకు కేటాయించిన టైంలో మరొకరికి అవకాశం ఇవ్వడంతో తనకు సరైన సమయంలో తాను చెప్పదల్చుకున్న ముఖ్యమైన విషయాలను చెప్పలేకపోయాని శ్రీ బి.క్రిష్ణయ్య, హైదరాబాద్ అన్నారు. ఇది చిన్నపాటి విషయమే. కానీ, సమయపాలన విషయంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రాధాన్యతలకు, అప్రాధాన్యతల నడుమ తేడా గుర్తించనందునే ఈ లోటు ప్రస్ఫుటంగా ఏర్పడిందని





శ్రీ క్రిష్ణయ్య అభిప్రాయపడ్డారు. ఈ చిన్న పొరపాటును మినహాయిస్తే మూడ్రోజుల కార్యక్రమాలు ఆద్యంతం అందరినీ ఆకట్టుకున్నాయని శ్రీ క్రిష్ణయ్య హర్షం ప్రకటించారు.

శ్రీ వల్లూరి నాగేశ్వరావు స్వీయ రచనలో శ్రీ హరిమెహెర్, విశాఖ, దర్శకత్వంలో ప్రదర్శించిన **మంజిల్–ఇ–మీం** నాటిక స్వర్ణోత్సవ వేడుకలకే హైలైట్ అని పలువురి ప్రశంశలందుకుంది. ఆగస్టు 11, రాత్రి 8:30 ప్రాంతంలో సుమారు 60 నిముషాలకు పైగా ఈ నాటిక ప్రదర్శించారు. ప్రదర్శన జరుగుతున్నంత సేపు సభికుల కళ్ళలో నీరు చిప్పరిల్లడం గమనించడమైంది. బాబా ప్రేమికుల మనస్సు ఆర్ద్రమైంది. ఈ నాటకంతో వారి హృదయాలు బరువెక్కాయని చాలా మంది ఈ రచయితతో చెప్పారు.

1920 వ దశకంలో తొలినాళ్ళలో సుమారు 10 నెలల పాటు మెహెర్‌బాబా ముంబాయిలోని **మంజిల్–ఇ–మీంలో** బస చేశారు. **మంజిల్–ఇ–మీం** అంటే **గురువుగారి ఆశ్రమం అని తెలుగులో సమానార్థం.** ఈ సమయంలో జరిగిన ఐదు ప్రధాన అంశాలను ఇతివృత్తంగా తీసుకుని నాటక రచయిత శ్రీ వల్లూరి అద్భుతమైన నాటికను చక్కటి సంభాషణలతో సమకూర్చారు. ఆ ఐదు అంశాలలో ప్రధానంగా **మంజిల్–ఇ–మీంకి** ఆవలగా వున్న ఒక మసీదులో ప్రార్థనలు చేసుకునే సమయంలో అబ్దుల్ వహీద్ అనే వ్యక్తికి ఒకరోజున తీవ్రమైన కాంతి పుంజం తన కళ్ళెదురుగా కనిపిస్తుంది. ఆ కాంతిలోనే **'మంజిల్–ఇ–మీం'** అనే అక్షరాలు కనిపిస్తాయి. మంజిల్‌కి వెళ్ళి అక్కడున్న మహాత్ముడిని దర్శించుకోమని అశీరవాణి ప్రేరణతో అబ్దుల్ వహీద్ వచ్చి అవతారుని దర్శనం




చేసుకుంటాడు. ఈ సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్లు మెహెర్‌బాబా పాత్రలో **హరిమెహెర్** అద్భుతమైన తన నటనా కౌశల్యాన్ని ప్రదర్శించాడు.

నాటికలో మరో అంకంలో, ముంబాయిలోని **బాంద్రా** అనే ప్రాంతంలో వున్న దర్గాలో సుమారు 20 సంవత్సరాలకు పైగా అక్కడే దర్గా సేవలకే అంకితమైన ముస్లిం సోదరుడొకరు



తన అన్నగారైన ప్రొఫెసర్ సయానీని పిలిచి, మంజిల్‌లో వుంటున్న మెహెర్‌బాబా తలపై ఏ టోపీ ధరించారో చూసి వచ్చి తనకు చెప్పాలని కోరాడు. ఆ మేరకు బాబాను దర్శించుకున్న ప్రొఫెసర్ సయానీకి, ఆశ్చర్యంగా ఆ సమయంలో బాబా తలపై ఎలాంటి టోపీ లేకపోవడం గమనించాడు. ప్రొఫెసర్ సాబ్ ఏం మాట్లాడలేక మిన్నకుంటాడు. ఈ సమయంలోనే బాబా తన గదిలోకి వచ్చిన తన మండలి సభ్యుడొకరితో ఈ రోజుల్లో నేను **"టర్కీ టోపీ"** పెట్టుకోవడానికి ఎక్కువ ఇష్టపడుతున్నాను కదా! అని అంటారు.

ఉన్నఫళంగా టర్కీ టోపీ ప్రస్తావన రావడం ఆ మండలి సభ్యునికి అర్థం కాకపోయినా ప్రొఫెసర్ సయాని ఆనందంతో మెహెర్‌బాబాకు ప్రణమిల్లుతాడు.

మరో అంకంలో – మంజిల్–ఇ–మీంలో బాబా వుంటున్న సమయంలో తొలిసారిగా ఒక మస్తు వచ్చి బాబాని దర్శించుకుంటాడు.

బాబా ఆ మస్తుకి ముందుగా స్నానం చేయించారు. స్నానం అయ్యాక ఆకలిగా వుందంటే ప్రేమగా అన్నం గోరు ముద్దలు చేసి నోట్లో తినిపించారు. బాబా నీవు నా ఆకలి తీర్చావు. నేను నీ ఆకలి తీరుస్తానని చెప్పి, ఆ మస్తు తిరిగి బాబా నోట్లో ఆహారం తినిపిస్తాడు. ఈ సన్నివేశంలోని మాటలు ప్రేమికుల హృదయాలను నేరుగా తాకాయి. ఆహుతుల కళ్ళలో నీరు చెమ్మగిల్లేలా చేశింది.

మస్తుగా నటించిన శ్రీ విన్నకోట సత్యన్నారాయణ, (రాజమండ్రి) తన సహజ హావభావాలతో, ఆహార్యంతో ఈ నాటిక ప్రదర్శనకే వన్నె తెచ్చాడు. ఈ నాటికలో విశాఖ సెంటర్ ప్రేమికులు శ్రీ సతీష్, శ్రీ ఆచారి, శ్రీ కృష్ణకుమార్, శ్రీ చంద్రశేఖర్, శ్రీమతి తులసి కుమారి, శ్రీ మెహెర్‌కుమార్, శ్రీ ఆర్.ఎం.రాజు తమ పాత్రలకు న్యాయం చేశారు. **మంజిల్–ఇ–మీం నాటిక** బాబా ప్రేమికులందరికీ చక్కని ప్రేమ సందేశాన్ని





అందజేశింది. బాబా సమక్షంలో గడిపామన్న తృప్తి, ఆనందం మాకు లభించిందని ఆహుతులు అభిప్రాయపడ్డారు. ఇదీ విశేషం.

ఆగస్టు 11, శనివారం సా. 5 గంటల నుండి 7 గంటల వరకూ శోభాయాత్ర ఖమ్మం పురవీధులలో బాబా నామం బిగ్గరగా స్మరిస్తూ నిర్వహించారు. ఈ యాత్ర ప్రారంభించిన కొద్దిక్షణాల్లోనే కుండపోత వాన కురిసింది. ఐతే ఈ వానలోనే తడుసుకుంటూ బాబా ప్రేమికులందరూ 2 గంటలపాటు బాబా నగర సంకీర్తనను కొనసాగించారు.

అవతారుడి చిత్రపటాన్ని అందంగా అలంకరించిన జోడు గుర్రాల శకటంపై వుంచారు. ఆ వెనుక పంచ సద్గురువుల చిత్రపటాలుంచారు. ఆ సమయంలో కురిసిన వాన – అమృత వర్షమని స్థానికులు భావించారనడంలో అతిశయోక్తిలేదు. ఈ మాదిరిగా మూడ్రోజుల అంతర్జాతీయ ప్రేమిక సహవాస్, ఖమ్మం సెంటర్ స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. విచ్చేసిన ప్రేమికులందరికీ భోజన, బస, రవాణా విషయంలో ఎలాంటి లోటు రాకుండా, అవతారుని సందేశం మేరకు ఎంతో ప్రేమ – ఆప్యాయతలను అందజేసిన స్థానిక సెంటర్ అధ్యక్షులు, కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ఆర్. రామచంద్రయ్య ఆయన బృంద సభ్యులందరూ అభినందనీయులు.

ఈ సందర్భంగా ఖమ్మం బాబా సెంటర్ (1963 – 2012) –స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక, అలాగే, శ్రీ ఆర్. రామచంద్రయ్య సంకలనం చేసిన **మెహెరాబాద్ – దివ్యధామం** ప్రత్యేక సంచికలను మెహెర్‌నాథ్ కల్వూరీ ఆవిష్కరించారు.

*



# షష్ఠిపూర్తి

డా॥ వై.విజయసారధి గారి షష్ఠిపూర్తి సందర్భంగా తాడేపల్లిగూడెం సెంటర్‌వారు 2012 జూలై 22న ఏర్పాటుచేసిన ప్రత్యేక మెహెర్ ప్రేమిక సహవాస్ వైభవంగా జరిగిందని బాబా ప్రేమికులు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీయుతులు కోడూరి ప్రసాదరావు, బి.రామక్రిష్ణయ్య, జి.ఎస్.ప్రకాశరావు, కె.హరనాథ్ బాబా, వి.సత్యనారాయణలతో పాటు సుమారు వెయ్యి మందికిపైగా స్థానిక పురప్రముఖులు హాజరయినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు.

# మన బలహీనతలు

## భగవంతుడు + మనస్సు = మానవుడు

## మానవుడు - మనస్సు = భగవంతుడు

**- యస్.యస్. లక్ష్మీ కృష్ణమూర్తి, కాకినాడ**

మనస్సు ఉన్నంతసేపు మానవుడు తనలోని భగవంతుని తెలుసుకోలేడు. మనస్సు కోరికల నిలయం. ఆలోచనలకు, భావోద్రేకాలకు ఆలవాలం. జన్మ జన్మల నుండి సంక్రమించిన సంస్కారాలు మనస్సులో ముద్రితమై ఉంటాయి. 'నేను, నాది, నాకు' అనే అహం మనస్సులో తిష్టవేసుకుని ఉంటుంది. ప్రపంచంలో ప్రతి మనిషి ఆనందంగా వుండాలని వాంఛిస్తాడు. తన సుఖం, తన సంతోషం, తన సౌఖ్యానికే మానవుడు ప్రాధాన్యతనిస్తాడు. స్వప్రయోజనాన్ని ఆశించేదే స్వార్ధం. ఇదే మానవునిలోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలకు మూలం. భగవద్గీతలో కృష్ణుడు ''విషయ చింతనల వలన కోరికలు పుడతాయి. కోరికలు తీరనపుడు క్రోధం జనిస్తుంది. క్రోదం వలన వ్యామోహం, దానివలన మనోవైకల్యం, దానివలన బుద్ధి నశించి, మానవుడు పతనమౌతున్నాడు" అని ప్రభోదించాడు.

ఈ యుగ అవతార పురుషుడైన మెహెర్‌బాబా తన ప్రవచనాలలో 'స్వార్ధం' అనే గుణాన్ని గురించి చాలా విపులంగా విశదీకరించారు. బాబా "కోరికలను సఫలం చేసుకోవాలనే స్వభావం వలన స్వార్ధం రూపుదిద్దుకుంటుంది. ఈ కోరికలే మానవుడు తనను తాను తెలుసుకుని ఆత్మజ్ఞానం పొందడానికి అడ్డుపడతాయి. స్వార్ధం జీవితాన్ని సంకుచితంగా మారుస్తుంది. మానవుడు తాను కోరుకునే వస్తువులన్నీ శాశ్వతమైనవి కావు, నిరంతరం మార్పు చెందుతూ ఉంటాయి. వాటి వలన పొందే సంతృప్తి శాశ్వతం కాదు. అందువలననే మానవుని కోరికలు తీరవు" అంటారు.

కోరికలు తీరని మానవుని జీవితంలో అసంతృప్తి ఒక భాగమైపోతుంది. ఈ అసంతృప్తి మానవునిలో కామ, క్రోధ, లోభాలుగా మారతాయి. అలా కోరికలు తీరకపోవడమే మానవునిలో క్రోధానికి మూల కారణం. ఇది పరిమిత అహాన్ని పెంచి పోషిస్తుంది. వ్యక్తిగత ప్రాబల్యానికి ఇతరులపై దాడిచేసేందుకు క్రోధం ఉపయోగించబడుతుంది.

కాని వీటివలన కూడా మానవుడు మరింత అసంతృప్తినే అనుభవిస్తాడు. ఆ అసంతృప్తికి అంతం ఉండదు. రామకృష్ణ పరమహంస " కామం, క్రోధం, లోభం ఈ మూడు భగవంతుని నుండి మనిషిని దూరం చేస్తాయి" అని పేర్కొన్నాడు.

బాబా "ఈ మూడింటిని జయించినవాడే మహాత్మ లేక వలి" అవుతాడన్నారు.





"క్రోధాన్ని అధికమించడం నిజమైన ధైర్యవంతుని లక్షణం. ఒక సైన్యాధికారి దేశాధినేత కావచ్చుకాని తనలోని కోపాన్ని అదుపు చేయలేకపోవచ్చు" అన్నారు. ఒకవ్యక్తి బాబా వద్దకు వచ్చి "నాకు క్రోధావేశాలు ఎక్కువ. అప్పుడప్పుడు కోపం కట్టలు తెంచుకుంటుంది. ఏం చేయాలో పాలుపోవడంలేదు బాబా" అని అడిగాడు. బాబా "మానవులకు కోపం రావడం చాలా సహజం. నాచుట్టూ ఎట్టి కోపతాపాలు లేని రాళ్ళు రప్పలు ఉండాలని నేను అనుకోవడం లేదు" అని చక్కని ప్రవచనం ఇచ్చారు.

"మానవునికి కోపం రావడం అతిసహజం. కాని దానిని బయటకు వ్యక్తపరచకుండా అదుపులో ఉంచుకోవాలి. మండిపడడం, చిరచిర లాడడం, దుర్భాషలాడడం మంచిది కాదు. నిన్నెవరైనా గద్దిస్తే వాళ్ళు నిన్ను తేలిగ్గా చూడకుండా ఉండేందుకు కోపం వ్యక్తపరచాలి. అంటే కోపం ఉన్నట్లు నటించాలి", అంటూ మహమ్మదు ప్రవక్త రోజులలో జరిగిన కథను బాబా ఇలా చెప్పారు.

మహమ్మదు దగ్గర 'ఆలి' అనే శిష్యుడుండేవాడు. ఆలీ చాలా బలవంతుడేగాక ఉద్రేకం కలవాడు. ఆ రోజుల్లో మహమ్మదు ననుసరించేవారు చాలా తక్కువ మంది ఉన్నారు. వ్యతిరేకించేవారు వేలాది మంది ఉన్నారు. వారు మహమ్మదు అనుచరులను మత విద్వేషంతో రెచ్చగొట్టి హింసించేవారు. ఆలీ ఊరుకునేవాడు కాదు. మహమ్మదుని వ్యతిరేకించిన వారిని తమవారిని హింసించేవారిని ఉద్రేకంతో కొట్టి పడవేసేవాడు. ఆలీ ఆగ్రహానికి తట్టుకోలేక వారు మహమ్మదు అనుయాయుల్ని హింసించడం మానుకున్నారు. అలా ఆలీ శక్తి సామర్ధ్యాల వలన వారి జీవితం హాయిగా సాగుతోంది. దానివలన ఆలీలో అహం పెరిగిపోయింది. ఆలీకి గర్వం కూడా పెరిగింది.

మహమ్మదు ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. ఆలీని ప్రేమగా దగ్గరకు పిలిచి "నీ బలం చూసి నేను సంతోషించాను. మనవారికి రక్షణ కల్పించే తీరు నన్ను ముగ్ధుడిని చేసింది. అంతా మంచిదే కాని కోపంతో నువ్వెరినీ కొట్టడంకాని, చంపడంగాని చేయకూడదు. అవసరమొచ్చినపుడు బలహీనుల్ని రక్షించడానికి కొట్టవచ్చు. కానీ కోపంతో కొట్టవద్దు" అని ఆదేశించాడు.

ఈ ఆదేశాన్ని ఆలీ తు.చ. తప్పకుండా పాటించాలని నిర్ణయించుకున్నాడు. కానీ అదే సమయంలో కోపం తెచ్చుకోకుండా ఇతరులను రక్షించడం కూడా అసాధ్యమని తెలుసుకున్నాడు. ఏం చేయగలడు? తన ప్రభువైన మహమ్మదుని ఆదేశాన్ని పాటించాలి. ఇంక తన విరోధులికి ఎదురుపడకుండా ఉద్రేకపరిచే సన్నివేశాలు రాకుండా జాగ్రత్తపడి తప్పుకు తిరగసాగాడు. ఇది విరోధులు గమనించారు. వారు మెల్లగా పీడించడం కొనసాగించారు. మునుపటిలా ఆలీ పట్టించుకోవడంలేదనే సంగతి వారిని మరింత రెచ్చగొట్టింది.

వారికి చివరకు మహమ్మదు ఆలీకిచ్చిన ఆదేశం గురించి కూడా తెలిసింది. దాంతో

వారిలో ఉత్సాహం పెల్లుబికింది. వారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలనుకున్నారు. మహమ్మదు అనుచరులకు సవాలు విసిరారు. ఒక బలవంతుడిని గోదాలోకి దింపారు. మీ తరపు నుండి వ్యక్తిని దింపి ఇరువురిలో గెలుపెవరిదో చూస్తామన్నారు. మహమ్మదు అనుచరుల పక్షం గెలిస్తే వారంతా మహమ్మదు యొక్క గొప్పతనాన్ని అంగీకరించి తలలు వంచుతామని, ఎదుటి వ్యక్తి గెలిస్తే మహమ్మదు అసత్యవాదిగా నిర్ధారిస్తామన్నారు. ఇదీ పోటి. కానీ మహమ్మదు అనుయాయులకు ఇది సమస్య అయ్యింది. ఆలీ తప్ప వారిలో శక్తి సామర్థ్యాలున్న వీరుడెవరూ లేరని తలచి ఆలీని రప్పించడానికి పూనుకున్నారు. ఆలీ "ప్రవక్త నన్ను కోపంతో కొట్టవద్దని ఆదేశించారు. కోపం తెచ్చుకోకుండా ప్రత్యర్థిని ఎలా ఓడించగలం? ప్రవక్త ఆదేశానికి భంగం కలిగించ లేనన్నాడు'. కానీ ఇది నమ్మకానికి సంబంధించిన రక్షణ విషయం. సమర్థుడిని పంపకపోతే వారిదే గెలుపవుతుందని చివరకు ఆలీని ఒప్పించారు.

పోరు మొదలైంది. ప్రత్యర్థులు ఆలీ బరిలోకి దిగేటప్పటికి వారికి నోట మాట రాలేదు. ఆలీ తనకున్న బలంతో ఎదుటి వీరుడిని నిరాయుధుడిని చేసాడు. కోపం తెచ్చుకోకుండా తన క్రింద నొక్కిపెట్టాడు. తన చేతిలోని బాకుతో పొడిచి చంపేందుకు సిద్ధమయ్యాడు. ప్రత్యర్థి తన పని అయిపోయిందని గ్రహించాడు. ఆ సమయంలో మహమ్మదు ప్రవక్త జారీ చేసిన ఆజ్ఞ అతనికి తెలిసి ఉండడం చేత ఆలీని ఏదోవిధంగా సహనం కోల్పోయేలా చెయ్యాలనుకున్నాడు. వెంటనే ఆలీ మీద ఉమ్ము వేశాడు. కానీ ఆలీ నవ్వుకుంటూ బాకును మరింత పైకెత్తాడు.

ఆ తరువాత ఆ ప్రత్యర్థి మహమ్మదుని దూషించసాగాడు. తిట్ల వర్షం కురిపించాడు. దాంతో ఆలీ తన సహనాన్ని కోల్పోయాడు. పెల్లుబిక్కిన కోపంతో పైకెత్తిన బాకుని ఆ మనిషిలో దింపబోయి చివరి క్షణంలో తమాయించుకుని ఆ కత్తిని నేలపై పొడిచి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. తాను ఓడిపోయినట్లు ఒప్పుకున్నట్లే కాని గెలుపు ఓటమిల కంటే మహమ్మదు ఆజ్ఞను పాటించడానికే అధిక ప్రాధాన్యతనిచ్చాడు.

ఇది చూసిన ప్రత్యర్థులు మహమ్మదు సామాన్య వ్యక్తి కాదు. నిజంగానే ప్రవక్త అతడని వారంతా మహమ్మదు పట్ల భక్తి ప్రపత్తులను ప్రదర్శించారు.

**బాబా ప్రాశ్చాత్యులకు ఒక సలహాయిచ్చారు. కోపం వచ్చినప్పుడు ఎదుటి వ్యక్తిని దూషించవలసిన సమయంలో ప్రక్కకు వెళ్ళి డాన్స్ చేయమన్నారు. బాబాను మన:పూర్వకంగా తలచుకోమన్నారు. బాబా ప్రేమికులమైన మనకు కోపతాపాలు శోభ నివ్వవు. బాబా ఇచ్చిన "భగవంతుని ప్రేమించుట ఎట్లు" అనే సందేశాన్ని మనసా వాచా పాటించినట్లయితే, ఈ బలహీనతలు మన దరికిరావు. ఆ దిశగా మనమంతా ప్రయత్నించి బాబా ప్రేమకు పాత్రులమవ్వాలి.**





# ఏమి బాబయ్యా - మెహెరు బాబయ్యా!

**రచన: బండవరం రంగనాథస్వామి.**

ఏమి బాబయ్యా... మెహెరు బాబయ్యా...
నీదు ప్రేమను... కోరియున్నము... ॥ ఏమి ॥
నిండుమనసుతో - నిన్నువేడి
కన్నవాడిగ - నిన్నుదలచి
'కొంగు' వీడము - నీ... 'అండ' వదలము
సదా... నిన్నే - చేరి యుందుము ॥ ఏమి ॥
కర్మకాండల - వదలివేసి
నిర్మలత్వము - నింపుకున్నము
పొంగువారెదు - నీ... నిండు అందము
కన్నులారగ - కాంచు చుందుము ॥ ఏమి ॥
సేవతత్వము - తెల్సికుంటిమి
భావములో నిన్నె - నింపుకుంటిమి
ఖంగు మనియెడు - నీ... కంఠ మౌనము
మింటినంటగ - మేలుకొలిపెను ॥ ఏమి ॥

# వివాహము

శ్రీ రాంచందర్, సిద్దలక్ష్మి గార్ల పుత్రుడు చి॥ మెహెర్ వికాస్ వివాహము చి॥ల॥సౌ॥ అర్చనతో ది. 04.08.2012 శనివారం రోజున సాయంత్రం 7:15 ని॥లకు, పార్శి రాములకళ్యాణ మండపము, అశోక్ నగర్ కాలనీ, కామారెడ్డిలో జరుపుతున్నట్లు డా॥ మెహెరానంద్, సిరిసిల్ల తెలిపారు.

శ్రీమతి ఇమ్మడిశెట్టి దేవమణి, కీ॥శే॥ శ్రీ లక్ష్మణ్ గార్ల కుమారుడు చి॥ సాయికృష్ణ వివాహము చి॥ల॥సౌ॥ ఉదయశ్రీతో 25.07.2012, బుధవారం ఉ॥ గం. 9:03 ని.లకు సాయిబాబా దేవాలయం, సాయినగర్, సిరిసిల్లలో జరుపుతున్నట్లు శ్రీ సామల రాజమల్లయ్య ఒక ఆహ్వానం పంపినారు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.